నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శుక్రవారం | 17-03-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 18 | పేజీలు: 4 | వెల: రూ.1/-

క్లీన్ చిట్ వచ్చింది...

తిరుపతి జనసేన ఇన్చార్జిగా ఉన్న కిరణ్ రాయల్ ను... పార్టీ హైకమాండ్ తాత్కాలికంగా పక్కన పెట్టిన సంగతి తెలిసిందే. లక్ష్మీ రెడ్డి అనే మహిళ... కిరణ్ రాయల్ తనను మోసం చేశాడని, రూ.1.20 కోట్లు ఎగ్గొట్టాడని ప్రెస్ మీట్ పెట్టడంతో జనసేన పార్టీ విచారణకు ఆదేశించింది. అయితే, లక్ష్మీరెడ్డి కొన్నిరోజుల కిందట మళ్లీ మీడియా ముందుకు వచ్చి..

అందం ఉంది...

విక్టరీ వెంకటేశ్ తాజా బ్లాక్ బస్టర్ 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలో గోదారి గట్టు మీద రామ చిలుకవే పాట ఎంత హిట్టయ్యిందో తెలిసిందే. చాలా ఏళ్ల తర్వాత మళ్లీ మైక్ పట్టుకున్న రమణ గోగుల ఈ పాటతో తన మార్క్ చూపించారు. మూవీ ట్రైలర్ విడుదలైన నాటి నుంచి ఈ పాటపై రీల్స్ చేస్తూ నెటిజన్లు వైరల్ చేశారు. సోషల్ మీడియాలో ఈ పాట ఇప్పటికీ ట్రెండింగ్ లోనే ఉంది.

ఎస్సీ కులాల వర్గీకరణ ముసాయిదా బిల్లుకు
తెలంగాణ కేబినెట్ ఆమోదం..

- వర్గీకరణ, రిజర్వేషన్ల పెంపునకు ఓకే
- స్థానికంతోపాటు విద్య, ఉద్యోగాల్లోనూ బీసీలకు 42%
- రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో మూడు బిల్లులు
- ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకూ ఫ్యూచర్ సిటీ
- 30 వేల ఎకరాల్లో అభివృద్ధి.. 'ఫ్యూచర్ సిటీ
- డెవల్‌పమెంట్ అథారిటీ' ఏర్పాటు
- హెచ్ఎండీఏ పరిధిలోని 36 గ్రామాలు కూడా బదిలీ
- మహిళా సంఘాల సభ్యుల వయసు 15 నుంచి 65
- టీటీడీ తరహాలోనే యాదగిరిగుట్టకూ ట్రస్టు బోర్డు
- 10,954 గ్రామ పాలన అధికారుల నియామకం
- రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు

హైదరాబాద్, మార్చి 6 ఎస్సీ కులాల వర్గీకరణ ముసాయిదా బిల్లుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రివర్గం పలు అంశాలపై చర్చించింది. ఈ సమావేశంలో ఎస్సీ కులాల వర్గీకరణ ముసాయిదా బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అయితే న్యాయపరమైన చిక్కులు లేకుండా న్యాయ నిపుణుల సలహాలు తీసుకోవాలని...ముసాయిదా బిల్లుకు తుది మెరుగులు దిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు బడ్జెట్ సమావేశాల నిర్వహణ, ఆ సమావేశాల్లో ప్రవేశపెట్టాల్సిన బిల్లులపై కూడా మంత్రివర్గ సమావేశంలో చర్చ జరిగింది. యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డుకు సంబంధించి ఎండోమెంట్ సవరణ బిల్లుపై కూడా మంత్రివర్గ సమావేశంలో చర్చించింది. ఎస్సీ కులాల వర్గీకరణ ముసాయిదా బిల్లుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రివర్గం పలు అంశాలపై చర్చించింది. ఈ సమావేశంలో ఎస్సీ కులాల వర్గీకరణ ముసాయిదా బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అయితే న్యాయపరమైన చిక్కులు లేకుండా న్యాయ నిపుణుల సలహాలు తీసుకోవాలని...ముసాయిదా బిల్లుకు తుది మెరుగులు దిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు బడ్జెట్ సమావేశాల నిర్వహణ, ఆ సమావేశాల్లో ప్రవేశపెట్టాల్సిన బిల్లులపై కూడా మంత్రివర్గ సమావేశంలో చర్చ జరిగింది. యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డుకు సంబంధించి ఎండోమెంట్ సవరణ బిల్లుపై కూడా మంత్రివర్గ సమావేశంలో చర్చించింది. మరోవైపు రాష్ట్రంలో బీసీలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లను పెంచే బిల్లులపైనా కేబినెట్‌లో చర్చ జరిగింది. అలాగే రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యే తేదీ, బడ్జెట్ ప్రవేశపెట్టే తేదీలపైనా చర్చ జరిగింది. టూరిజం పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

ఎస్సీ వర్గీకరణపై ముసాయిదా బిల్లు..

"ఎస్సీ వర్గీకరణకు దశాబ్దాలుగా పోరాటాలు జరిగాయి. సుప్రీం కోర్టు తీర్పునిచ్చిన కొన్ని గంటల్లోనే.. దానిని తమ ఇందిరమ్మ ప్రభుత్వం తూ.చా. తప్పకుండా అమలు చేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. అన్న మాట ప్రకారం.. జస్టిస్ షమీమ్ అక్తర్ ఆధ్వర్యంలో ఏక సభ్య కమిషన్ వేశారు. ఆయన ఇచ్చిన నివేదికను ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టి చర్చించింది. కమిషన్ సిఫారసులను పునఃపరిశీలన చేయాలంటూ వివిధ వర్గాల నుంచి 71 విజ్ఞప్తులు వచ్చాయి. వాటిని పరిశీలించాలంటూ మళ్లీ షమీమ్ అక్తర్ కమిషన్‌కు ఇవ్వడం జరిగింది. భవిష్యత్తులో ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా ఉండడానికి, మొక్కుబడిగా చేశారన్న ఇబ్బంది రాకుండా ఉండడానికి మళ్లీ కమిషన్‌కు అప్పగించాం. వీటిని పరిశీలించిన కమిషన్.. ప్రభుత్వానికి మరోసారి నివేదిక ఇచ్చింది. దాని ఆధారంగా ముసాయిదా బిల్లును రూపొందించాం" అని పొంగులేటి వివరించారు. దీనిని రాబోయే అసెంబ్లీ సమావేశంలో ప్రవేశపెట్టి, చట్ట రూపంలో తీసుకురావాలని క్యాబినెట్‌లో నిర్ణయించడం జరిగిందని తెలిపారు. బీసీ రిజర్వేషన్లపై కుల గణన సర్వే, బలహీన వర్గాల సంఘాలు, మేధావుల సలహాలపై క్యాబినెట్‌లో చర్చించామని, ఈ వివరాలతో రాబోయే శాసన సభ సమావేశాల్లో బిల్లులను ప్రవేశపెట్టనున్నామని వెల్లడించారు. గత శాసన సభలో (2017) 37 శాతంతో పెట్టినబిల్లును వాపసు చేయాలని నిర్ణయించామని తెలిపారు.

మరయ్య, అంజిరెడ్డికి ప్రధాని
మోదీ అభినందన

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ హవా - ఎమ్మెల్సీలుగా గెలిచిన కొమరయ్య, అంజిరెడ్డిలకు మోదీ అభినందన - తమ పార్టీ కార్యకర్తలను చూసి గర్విస్తున్నానన్న మోదీ

తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటింది. బీజేపీ తరపున ఎమ్మెల్సీలుగా గెలుపొందిన మల్క కొమరయ్య, అంజిరెడ్డిని ప్రధాని మోదీ అభినందించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి మద్దతుగా నిలిచిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలతో మమేకమై పనిచేస్తున్న తమ పార్టీ కార్యకర్తలను చూసి గర్విస్తున్నానని చెప్పారు. మరోవైపు ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయంతో బీజేపీ శ్రేణులు ఫుల్ జోష్ లో ఉన్నాయి. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేయడంపై నేతలు దృష్టి సారిస్తున్నారు.ఏపీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన ఎన్డీయే అభ్యర్థులకు కూడా మోదీ అభినందనలు తెలిపారు. కేంద్రంలోను, ఏపీలోను ఎన్డీయే ప్రభుత్వాలు ప్రజలకు సేవ చేస్తూనే ఉంటాయని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళతాయని అన్నారు.

రేవంత్ రెడ్డి గాలి మాటలకు
ప్రజలే సమాధానం చెప్పారు

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి తనపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. రేవంత్ రెడ్డి గాలి మాటలకు సంజాయిషీ ఇవ్వాల్సిన అవసరం తనకు లేదన్నారు. ఆయన చేసిన ఆరోపణలకు ఎన్నికల్లో ప్రజలే సరైన తీర్పు ఇచ్చారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని గెలిపించి కాంగ్రెస్ కు చెంపపెట్టులాంటి జవాబిచ్చారని కిషన్ రెడ్డి అన్నారు. ప్రజాతీర్పును గౌరవించి ఇకనైనా ఎన్నికల హామీల అమలుపై దృష్టి పెట్టాలంటూ రేవంత్ రెడ్డికి హితవు పలికారు.ఈమేరకు హైదరాబాద్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రైతులకు ఎకరాకు రూ.15 వేలు, నిరుద్యోగ భృతి, మహిళలకు నెలనెలా రూ.2,500, దళితులకు రూ.12 లక్షలు, ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామంటూ కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తుచేశారు. ఈ హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా జీవో 317 కారణంగా ఇబ్బందులు పడుతున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కోరారు.

తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని
ఏర్పాటు చేస్తాం..

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ తిరుగులేని విజయాన్ని సాధించిందన్న కిషన్ రెడ్డి
- పట్టభద్రులు రేవంత్ కు చెంపపెట్టులాంటి తీర్పు ఇచ్చారని వ్యాఖ్య
- ఎన్నికల ఫలితాలు తమ బాధ్యతను మరింత పెంచాయన్న కేంద్ర మంత్రి

తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ తిరుగులేని విజయాన్ని సాధించిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. పట్టభద్రులు సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టులాంటి తీర్పు ఇచ్చారని చెప్పారు. రాష్ట్ర ప్రజలు బీజేపీ వైపు ఉన్నారనే విషయం ఈ ఎన్నికల ఫలితాలతో రుజువయిందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఘన విజయం సాధించి రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఖమ్మం-నల్గొండ-వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలో ఓటమిపై సమీక్షించుకుంటామని కిషన్ రెడ్డి తెలిపారు. అక్కడ కూడా బలోపేతం అవుతామని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి తనను టార్గెట్ చేశారని... ఆయన తనపై చేసిన వ్యక్తిగత విమర్శలపై తాను స్పందించనని అన్నారు. విధానపరమైన అంశాలపైనే తాను స్పందిస్తానని చెప్పారు. ప్రజలు ఇచ్చిన ఈ తీర్పు తమపై బాధ్యతను మరింత పెంచిందని తెలిపారు.

లగచర్ల భూసేకరణపై స్టే విధించిన హైకోర్టు..

- లగచర్ల, హకీంపేట భూసేకరణపై హైకోర్టులో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఎదురుదెబ్బ
- లగచర్ల, హకీంపేటలో భూసేకరణ చేయవద్దని మధ్యంతర ఉత్తర్వులు
- తదుపరి విచారణను వాయిదా వేసిన హైకోర్టు

లగచర్ల, హకీంపేటలో భూసేకరణపై రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. లగచర్ల, హకీంపేటలో భూసేకరణ చేయవద్దంటూ హైకోర్టు స్టే విధించింది. భూసేకరణను ఆపేయాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది.లగచర్లలో ఫార్మా కంపెనీ ఏర్పాటు నిమిత్తం భూసేకరణ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్‌ను జారీ చేసింది. లగచర్లలో ఫార్మా కంపెనీ ఏర్పాటును స్థానిక రైతులు వ్యతిరేకించారు. భూసేకరణపై రైతుల అభిప్రాయం తీసుకునేందుకు కలెక్టర్ లగచర్లకు వెళ్లిన సమయంలో దాడి కూడా జరిగింది. కలెక్టర్ మీద దాడికి సంబంధించి అరెస్టులు కూడా జరిగాయి.ఈ నేపథ్యంలో లగచర్లలో ఫార్మా కంపెనీలను ఏర్పాటు చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లను విచారించిన న్యాయస్థానం స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

జానారెడ్డి నివాసానికి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- అరగంటకు పైగా ఇరువురి భేటీ
- ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు, మంత్రివర్గ సమావేశంపై చర్చ
- రేవంత్ రెడ్డి అధ్యక్షతన ప్రారంభమైన మంత్రివర్గ సమావేశం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డి నివాసానికి వెళ్లారు. అరగంటకు పైగా వీరు భేటీ అయ్యారు. ఇటీవల వచ్చిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు, మంత్రివర్గ సమావేశం నేపథ్యంలో వీరి భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది. అంతకుముందు, వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నికైన శ్రీపాల్ రెడ్డి ముఖ్యమంత్రిని కలిశారు.సచివాలయంలో తెలంగాణ మంత్రివర్గం సమావేశమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమైంది. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకోనున్నారు.

ఎస్ఎల్‌బీసీలో చిక్కుకున్న వారిని గుర్తించేందుకు కేరళ నుండి రెండు జాగిలాలు

- కేరళ నుండి ఆర్మీ హెలికాప్టర్లతో రెండు జాగిలాలను తీసుకొచ్చిన అధికారులు- ఎనిమిది మంది చిక్కుకున్న ప్రాంతాలపై ప్రాథమిక అంచనాలు వేస్తున్న అధికారులు- బురద, మట్టిని తొలగించేందుకు రంగంలోకి వాటర్ జెట్‌లు

ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకుపోయిన ఎనిమిది మంది ఆచూకీని కనుగొనేందుకు కేరళ నుంచి ఆర్మీ హెలికాప్టర్ల ద్వారా రెండు క్యాడవర్ జాగిలాలను రప్పించారు. కేరళ ప్రత్యేక పోలీసు బృందం, జిల్లా కలెక్టర్ సంతోష్, విపత్తు నిర్వహణ అధికారులతో సమావేశమైంది. ఎనిమిది మంది ఉన్న ప్రాంతాలపై ప్రాథమిక అంచనాలు వేస్తున్నారు.ఎస్ఎల్‌బీసీ సొరంగంలో బురద, మట్టి పేరుకుపోవడంతో పరిస్థితులు క్లిష్టంగా మారాయి. వాటిని తొలగించేందుకు అధికారులు వాటర్ జెట్‌లను ఉపయోగిస్తున్నారు. సొరంగంలో ఎనిమిది మంది చిక్కుకొని పదమూడు రోజులు అవుతోంది. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి, ర్యాట్ హోల్ మైనర్స్, హైడ్రా తదితర సంస్థలకు చెందిన నిపుణులు బురద తొలగింపు పనుల్లో నిమగ్నమయ్యారు.

ఏలూరు జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు పమాదం పై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఏలూరు ఎంపి

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(ఏలూరు జిల్లా): ఏలూరు జిల్లా చోదిమెళ్ళ బ్రిడ్జి వద్ద జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఆయన సంతాపం వ్యక్తం చేసారు. ప్రమాద ఘటన పై ఆయన అధికారులకు ఫోన్ చేసి వివరాలను అడిగి తెలుసుకొన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆయన ఆదేశించారు. జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని హైవే పెట్రోలింగ్, రవాణా శాఖ, పోలీస్ అధికారులకు ఆయన సూచించారు. ఇలాంటి సంఘటనలు జరగటం దురదృష్టకరమని ఎంపీ మహేష్ కుమార్ పేర్కొన్నారు.

ఆంధ్రరాష్ట్ర దిక్సూచి పవన్ కళ్యాణ్

- కిలారు రోశయ్య చలో పిఠాపురం సభను విజయవంతం చేయండి: తోట రాజారమేష్.

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్)మార్చి: 6ఆంధ్ర రాష్ట్ర అభివృదికి దిక్సూచి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని జనసేనపార్టీ నరసరావుపేట పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కిలారు వెంకట రోశయ్య అన్నారు. బుధవారం చిలకలూరిపేట పట్టణములోని గ్రాండ్ వెంకటేష్ ఫంక్షన్ హాల్ నందునియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్ ఆధ్వర్యంలో జరిగిన పార్టీ సమావేశములో రోశయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మార్చి 14వ తేదీ పీఠాపురంలో జరిగే సభకు పార్టీ శ్రేణులు తరలిరావాలని ఆయన అన్నారు. ఒక నీతివంతమైన నాయకుని పార్టీలో మీ అందరితో పాటు నేను ఉండటం చాలా సంతోషంగా ఉందని రోశయ్య అన్నారు.పవన్ కళ్యాణ్ మాటకు కట్టుబడి ఉన్న ప్రతి ఒక్కరూ మొన్న జరిగిన ఎన్నికల్లో కూటమికీ ఓట్లు వేసి అఖండమైన విజయం అందించారని అన్నారు. అనంతరం చిలకలూరిపేట సమన్వయకర్త తోట రాజారమేష్ మాట్లాడుతూ పేట నియోజకవర్గము నుండి వేలాదిగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లి పిఠాపురం లో జరిగే సభను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. ప్రజలు జనసేనపార్టీ కి ఇచ్చిన మద్దతు, విజయం గురుంచి పార్టీ అధినేత ,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడతారని, ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం జనసేనపార్టీ ఏ విధముగా కార్యాచరణ రూపొందిస్తుందో ఆయన తెలియజేయడం జరుగుతుందని రాజారమేష్ అన్నారు. అనంతరం పార్టీ యువ నాయకులు మండలనేని చరణ్ తేజ దుశ్శాలువతో, పూలమలతో రోశయ్యను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాకనాటి రమాదేవి,నిశంకర శ్రీనివాస్, బాలాజీ, షేక్ సుభాని, మునీర్ హసన్, భాషా, శరత్, రామారావు, బ్రహ్మస్వాములు, రవితేజ, శివశంకర్, లీలా కిషోర్, వీర మహిళలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు కేటాయించిన నిధులను అభివృద్ధికి ఉపయోగించాలి...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో (రామరాజు)మార్చి 6: -రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి బడ్జెట్లో కేటాయించిన 54 కోట్ల రూపాయలను మత్స్యకార సంఘాల అభివృద్ధికి, వారి సంక్షేమానికి వినియోగించాలని మత్స్యకార సంఘ నాయకులు కోరారు. గురువారం కాకినాడలోని జిల్లా మత్స్య శాఖ అధికారి కార్యాలయంలో జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు బలసాడి రంగారావు అధ్యక్షతన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మత్స్య సహకార సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మత్స్యశాఖ డిఎఫ్ఓ కే కరుణాకర్ రావు, స్టేట్ ఫిషర్ మెన్ సొసైటీ కన్వీనర్ అంపోలు సత్యనారాయణ, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నెయిలి కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మేడపాడు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేపల వ్యాపారం చేసుకునే మత్స్యకారులకు వాహనంతో పాటు ఐస్ బాక్స్ బదులుగా హీరో హోండా, ఐస్ బాక్సును 75% సబ్సిడీపై మంజూరు చేయాలని కోరారు. సముద్ర జలాల కాకుండా వేరే చోట్ల వేట చేసుకునే మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో బృతి ఇవ్వాలని సూచించారు. కాకినాడ ఫిషింగ్ హార్బర్లో ఆప్కాబ్ బంకును జిల్లా మత్స్య సహకార సంఘానికి ఇచ్చేలా తీర్మానం చేశారు. ఇంకా మత్స్యకార నాయకులు సూచించిన అంశాలపై చర్చించారు.

కేశవరం-ఎల్ఎన్ పురం ఆర్ ఓ బి లు సాధించింది వైసీపీ ఎంపి మార్గాని భరత్ సమయంలోనే..

- బీజేపీ రాజమహేంద్రవరం ఎంపికి, నల్లమిల్లి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రకటనలు చేయడం హాస్యాస్పదం...
- అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి...

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా): వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలో ఉండగా రాజమండ్రి ఎంపి గా మార్గాని భరత్ రామ్ ఉన్న సమయంలోనే కేశవరం – ఎల్ఎన్ పురం ఆర్ ఓ బి లు సాధించడం జరిగిందని అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. గురువారం వైసీపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుండి రైల్వే శాఖ ద్వారా 2015లోనే ద్వారపూడి – కడియం రైల్వేస్టేషన్స్ మధ్య కేశవరంలోని %ాజ చీశీ% 404 అనపర్తి – బిక్కవోలు రైల్వేస్టేషన్స్ మధ్య లక్ష్మీనరసాపురంలోని %ాజ చీశీ% 407ల వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జ్ ల నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేయడం జరిగిందని, వీటి నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వ 50% వాటాకు ముందుకు రాక పోవడంతో ఈ ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణాలు అప్పట్లో నిలిచిపోయాయని, దీంతో రాజమహేంద్రవరం పార్లమెంటు సభ్యునిగా మార్గాన్ని భరత్ రామ్ కేంద్ర పెద్దలతో మాట్లాడి, వీటి మంజూరుకు కృషి చేయడంతో నూరు శాతం నిధులను రైల్వే శాఖ భరించేలా 2023 ఆగస్టు 16 తేదీన ఉత్తర్వులు విడుదల చేయడం జరిగిందన్నారు. దీనికి అనుగుణంగా రైల్వే శాఖ ఉన్నతాధికారులు, రాష్ట్ర రెవిన్యూ అధికారులు స్థల నిర్ధారణకు సర్వే చేసి తగు ప్రతిపాదనలను రూపొందించడం జరిగిందన్నారు. ఈ లోపున ఎన్నికలు సమీపించడంతో పనులు ముందుకు సాగలేదని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. ఇంత కార్యక్రమం గత పార్లమెంట్ సభ్యుడు మార్గాన్ భరత్ రామ్ ఆధ్వర్యంలో జరిగితే కేశవరం, లక్ష్మీనరసాపురం ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ ల నిర్మాణాల అనుమతుల మంజూరుకు ప్రస్తుత రాజమహేంద్రవరం ఎంపీ, రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి కృషి చేసినట్లు ప్రచారం చేస్తూ ఆమెకు అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపుతూ ప్రకటనలు చేయడం హాస్యాస్పదంగా ఉందని ఈ సందర్భంగా ఆయన ఏద్దేవా చేశారు.


GOVERNMENT OF INDIA (भारत सरकार)
MINISTRY OF RAILWAYS (रेल मंत्रालय)
RAILWAY BOARD (रेलवे बोर्ड)

No. 2023/CE-IV/ROB-RUB/341 New Delhi, dated 14.08.2023

Shri Margani Bharat Ram Ji,
Hon'ble Member of Parliament (Lok Sabha),
9, Harish Chandra Mathur Lane,
New Delhi-110001.

Kindly refer to your letter No.66/MP-RJY/RJY STN DEV/2023 dated 08.05.23 addressed to Chairman, Railway Board regarding construction of Road over Bridges (ROBs) at LC No.407 (Anaparthi) and LC No.404 (Kesavaram) in Rajahmundry Parliamentary constituency.

The matter has been examined and the status is given as below:

ROB at LC No.407 (Anaparthi): The demand is for construction of ROB in lieu of LC No.407 at Km.593/12-34 between Kadium and Swarapudi stations on Vijayawada- Vishakapatnam section. ROB work has been sanctioned on cost sharing basis between Railway and State Government of Andhra Pradesh in 2015-16. However, later on State Govermnt has not sanctioned the estimate for approaches. As per extant policy, this ROB work will be considered for sanction at 100% Railway cost, subject to its priority etc. Railway has requested to State Government to give consent for closure of LC and cost of land etc, which are still awaited.

ROB at LC No.404 (Kesavaram): The demand is for construction of ROB in lieu of LC No.404 at Km.589/12-14 between Kadium and Dwarapudi stations on Vijayawada- Vishakapatnam section. ROB work was sanctioned in 2020-21 with 100% Railway cost. Railway has requested to State Government to give consent for closure of LC and cost of land etc. which are still awaited.

This is for your kind information please.

With regards,

Yours sincerely,
(Anupum Singh)
(EDCE(B&S))-II

చేశారు.

రిలేషన్‌షిప్ - అత్యాచార కేసులపై సుప్రీం కోర్టు సంచలన తీర్పు..!

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(అమరావతి):సుదీర్ఘ కాలం పాటు ఓ వ్యక్తితో సహజీవనం చేసి ఆ తర్వాత తనను పెళ్లి పేరుతో మోసం చేసి శారీరక సంబంధం పెట్టుకున్నాడంటూ మహిళలు పెట్టే అత్యాచారం కేసులు చెల్లవంటూ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. అలాంటి సందర్భాలలో పెళ్లి చేసుకుంటాననే హామీతో మాత్రమే వారి మధ్య శారీరక సంబంధం ఏర్పడిందని కచ్చితంగా నిర్ధారించలేమని సుప్రీంకోర్టు పేర్కొంది. లివ్-ఇన్ పార్టనర్ అత్యాచారం చేశాడని ఆరోపించిన బ్యాంకు అధికారిపై క్రిమినల్ చర్యలను రద్దు చేస్తూ కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. వివాహం చేసుకుంటానని చెప్పడంతోనే అతనితో 16 సంవత్సరాలుగా శారీరక సంబంధం పెట్టుకున్నానని ఆరోపించిన మహిళా లెక్చరర్ దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం తోసిపుచ్చింది. ఇద్దరు వ్యక్తులు బాగా చదువుకున్నారని, ఇష్టపూర్వకంగా ఏకాభిప్రాయ సంబంధాన్ని కొనసాగించారని, వేర్వేరు పట్టణాల్లో నివసిస్తున్నప్పటికీ తరచుగా ఒకరి ఇళ్లను ఒకరు సందర్శించేవారని కోర్టు అభిప్రాయపడింది. ఈ కేసు లవ్ ఫెయిల్యూర్ లేదా లివింగ్-ఇన్ బ్రేకప్‌గా కోర్టు పరిగణించింది. 16 సం..ల సుదీర్ఘ కాలం పాటు సన్నిహిత సంబంధం కొనసాగినందున, వారి మధ్య16 సంవత్సరాల పాటు లైంగిక సంబంధాలు నిరంతరాయంగా కొనసాగాయి, వారి బంధంలో నిందితుడు ఎప్పుడూ బలవంతం లేదా పెళ్లి పేరుతో మోసం చేశాడని అనుకోలేమని, ఎందుకంటే దాదాపు 16 ఏళ్లుగా వాళ్లు కలిసే ఉన్నారు. ఇన్నేళ్ల పాటు అతను కేవలం పెళ్లి చేసుకుంటాననే మాట చెబుతూ ఆమెను లైంగికంగా వాడుకున్నాడని కచ్చితంగా చెప్పలేమని, ఇద్దరి పరస్పర అంగీకారంతోనే వారి మధ్య శారీరక సంబంధం ఏర్పడి ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. పెళ్లి పేరుతో మోసం చేశాడని భావించినప్పటికీ, కేవలం పెళ్లి చేసుకుంటాడనే నమ్మకంతోనే ఇన్నేళ్లు ఆమె, అతనితో శారీరక

సంబంధం పెట్టుకుందని భావించడం సరికాదని కోర్టు పేర్కొంది. బంధం ఎక్కువ కాలం కొనసాగినప్పుడు అటువంటి వాదనలు విశ్వసనీయతను కోల్పోతాయని కోర్టు వెల్లడించింది.

ప్రభుత్వ నిర్బంధాన్ని ఛేదించిన ఆశాలు..

- విజయవాడ వెళ్తున్న ఆశ కార్యకర్తల అరెస్టు, విడుదల
- వేతనాలు పెంచేంతవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తాం
- గౌరవ అధ్యక్షురాలు జి.బేబిరాణి

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ కలక్టరేట్ నిజం బ్యూరో(రామరాజు) మార్చి 6:- ఆశా కార్యకర్తలకు కనీస వేతనాలు చెల్లించాలని, పని భారం తగ్గించాలని కోరుతూ ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో చేపట్టిన చలో విజయవాడ ఉద్రిక్తతలకు దారితీసింది. రైళ్ల నుండి, బస్సుల నుండి టికెట్లు కొనుగోలు చేసి వెళ్తున్న ఆశా కార్యకర్తలను పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకుని నిర్బంధించారు. ఈ నిర్బంధానికి వ్యతిరేకంగా కాకినాడ కలెక్టరేట్ వద్ద ఆశా కార్యకర్తలు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు జి.బేబీరాణి, సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి మాట్లాడుతూ,ఆశా కార్యకర్తలకు గత ఆరు ఏళ్ల నుండి వేతనాలు పెంచలేదని ఇదే సందర్భంలో నిత్యవసర సరుకుల ధరలు కొన్ని వందల శాతం పెరిగితున్నాయని, చాలీచాలని వేతనాలతో కుటుంబాలతో ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. తక్షణం ధరలకు అనుగుణంగా ఆశా కార్యకర్తలకు కనీస వేతనాలు 26,000 చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆశా కార్యకర్తల శాంతియుత ఆందోళనలను విచ్చిన్నం చేయడానికే చర్చలు జరుపుతున్నట్లు నటిస్తుందని విమర్శించారు. ప్రభుత్వం అంగీకరించిన మినిట్స్ మేరకు గ్రాడ్యుటీ, మేటర్నిటీ లీవ్, ఉద్యోగ విరమణ కాలపరిమితి జీవోలను తక్షణం విడుదల చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు పాప, మణి, సత్యవతి, ధనలక్ష్మి, కృపారాణి, పాపయమ్మ తదితరులు పాల్గొన్నారు

ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ దంతవైద్యుల దినోత్సవం..

డాక్టర్ అడ్డాల సేవలు యువతకు ఆదర్శనీయం..
- అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు..

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో(రామరాజు) మార్చి 6 :- స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో అంతర్జాతీయ దంతవైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ దంత వైద్యులు కాకినాడ ఐడిఏ కార్యదర్శి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ ను అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ డాక్టర్ అడ్డాల సత్యనారాయణ సేవలు యువతకు ఆదర్శమని అన్నారు. డాక్టర్ అడ్డాల గత 26 సంవత్సరాలుగా కాకినాడ మరియు పరిసర గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందిస్తున్నారని కొనియాడారు.డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ"ప్రతి సంవత్సరం మార్చి 6న అంతర్జాతీయ దంతవైద్యుల దినోత్సవం (ఇంటర్నేషనల్ డెంటిస్ట్రీ డే) జరుపుకుంటామని,ఈ రోజు దంతవైద్యుల సేవలను గుర్తించే మరియు నోటి ఆరోగ్యం గురించి అవగాహన కల్పించేందుకు నిర్వహించబడుతుంది అని అన్నారు. దంత వైద్యం లో ఇప్పుడు ఎంతో ఆధునీకరణ చోటుచేసుకున్నదని, దంతాలు ఎంత పాడయిన కూడా తీయకుండా కాపాడే వైద్య పరికరాలు ఇప్పుడు ఉన్నాయని,మంచి నోటి ఆరోగ్యం వలన మన శరీర ఆరోగ్యం కూడా బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్

ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు , గౌరీ ప్రియ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన: సెంట్రల్ ఆంధ్ర కో కన్వీనర్ పెంటేల బాలాజీ

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మార్చి:06 పర్చూరు మండలం నాగులపాలెం వాస్తవ్యులు కొల్లా శ్రీమన్నారాయణ కుమార్తెకి, నాదెండ్ల మండలం ఎండుగుంపాలెం వాస్తవ్యులు నందిగం శ్రీనివాసరావు కుమారునికి గుంటూరు కన్వెన్షన్ నందు వివాహ వేడుక జరుగుచుండగా ఆ వేడుకకు హాజరై నూతన వధూవరులు సునీల్ కుమార్- చి. ల. సౌ నూతన లను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేసిన సెంట్రల్ ఆంధ్ర కో కన్వీనర్ పెంటేల బాలాజీ ...

గురుకులాల ప్రవేశాలకు దరఖాస్తు గడువు 13 వరకూ పెంపు

తూర్పుగోదావరి జిల్లా మార్చి 6 నిజం చెప్తా న్యూస్ అనపర్తి

వచ్చే విద్యా సంవత్సరానికి (2025-26) డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులాల్లో 5వ తరగతి, ఇంటర్ మొదటిఏడాది (ఆంగ్లమాధ్యమం)లోప్రవేశానికి ఆశక్తి ఉన్న విద్యార్థులు దరఖాస్తులు సమర్పించాలని ఎపిఎడబ్ల్యూబి ఆర్ కళాశాల, లక్ష్మీ నరసాపురం, ప్రిన్సిపల్ వి నాగేశ్వరరావు తెలిపారు.దరఖాస్తులు ఆన్లైన్లో సమర్పించేందుకు తుది గడువు ఈ నెల 13వ తేదీ వరకూ పొడిగించినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ప్రకటన విడుదల చేశారు. ఎపి సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ గురుకులాల్లో ప్రవేశానికి ఆన్లైన్ విధానంలో దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తులు, ఇతర వివరాల కోసం ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలసంస్థవెబ్సైట్%ట్టజూం://భుజూఎతీుస్ర్తషవ్.భుజూషటం.అఅ% ను సందర్శించాలని కోరారు.

అసెంబ్లీకి రాని వ్యక్తి హామీలపై ప్రజాప్రభుత్వాన్ని విమర్శించడం దిగజారుడుతనం కాదా?

- మాజీమంత్రి ప్రత్తిపాటి
- అధికారానికి అనర్హుడు.. అహంకారానికి సరిజోడు.. అవినీతిలో అగ్రజుడు జగన్. : పుల్లారావు.
- 40 లక్షల ఉద్యోగాలిస్తే పట్టభద్ర ఎన్నికల్లో ఎందుకు పోటీ చేయలేదు : పుల్లారావు.

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మార్చి:06 అబద్దాలు.. మోసాలు.. హత్యా రాజకీయాలతో ముఖ్యమంత్రి పదవి దక్కించుకొని, 5 ఏళ్లు రాష్ట్రాన్ని దోచేసి, తమ జీవితాలకు సున్నా చుట్టాడనే జగన్ కు, వైసీపీకి జనం సున్నం బొట్లు పెట్టి మరీ సాగనంపారు. యువతను, నిరుద్యోగుల్ని తానే ఉద్ధరించినట్లు జగన్ మాట్లాడటం హాస్యాస్పదం.40 లక్షల ఉద్యోగాలిస్తే వైసీపీ పట్టభద్ర ఎన్నికల్లో ఎందుకు పోటీచేయలేదో జగన్ చెప్పాలి. అధికారంలో ఉంటే ఎప్పుడైనా హామీలు అమలుచేయొచ్చని గతంలో చెప్పిన జగన్.. ఇప్పుడు ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించడం దిగజారుడుతనం కాదా? హామీల అమలుగురించి మాట్లాడే నైతికత జగన్ కు లేదు. రాష్ట్రాన్ని పట్టిపీడిస్తున్న ఆర్థిక కష్టాలను అధిగమిస్తూ, ప్రజలకిచ్చిన ప్రతి హామీ అమలుకు కూటమి ప్రభుత్వం శ్రమిస్తోంది. పాదయాత్రలో, ఎన్నికల ప్రచారంలో ఎన్ని హామీలిచ్చి... అధికారంలోకి వచ్చాక ఎన్ని అమలు చేశాడో ప్రజల్లోకి వచ్చి జగన్ చెప్పగలడా? ముఖ్యమంత్రిగా పరదాల చాటున.. ఇప్పుడేమో నాలుగ్గోడల మధ్యన .. అదే జగన్ కు తెలిసిన పాలన. అధికారానికి అనర్హుడు.. అహంకారానికి సరిజోడు.. అవినీతిలో అగ్రజుడు జగన్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. జగన్.. ఎమ్మెల్యే పదవికే ఎక్కువనే వాస్తవం ప్రజలకు అర్థమయ్యే, ఒక్కఛాన్స్ ను చివరి ఛాన్స్ చేసి జగన్ ను ప్యాలెస్ లకు పరిమితం చేశారు.ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ప్రజాసేవలో భువనేశ్వరి గారు తనకు తానే పోటీ పడుతున్నారు..ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ సేవలకు రాష్ట్రంలో పునాది పడటం పేదలకు వరమనే చెప్పాలి. ట్రస్ట్ కార్యకలాపాలతో భువనేశ్వరి గారు సమాజసేవలో తనకు తానే

పోటీ పడుతుండటం తెలుగుజాతి గర్వించాల్సిన విషయం. చంద్రబాబు రాష్ట్ర పురోగతి.. ప్రజాసంతోషం కోసం శ్రమిస్తుంటే, భువనేశ్వరి గారు పేదల ఆరోగ్యం కోసం, సమాజహితం కోసం పాటుపడటం నిజంగా అభినందనీయం." అని పుల్లారావు తెలిపారు.

ధాన్యం కొనుగోలు విషయంలో జిల్లాల నిబంధనలో వెసులుబాటు కల్పించండి

- అసెంబ్లీ సమావేశాలలో రైతాంగం సమస్యల కోసం ప్రస్తావించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి...

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా):ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న అసెంబ్లీ సమావేశంలో అనపర్తి నియోజకవర్గంలో రైతాంగం పడుతున్న సమస్యలను అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రస్తావిస్తూ సభ దృష్టికి తీసుకు వెళ్లారు.

ధాన్యం కొనుగోలు విషయంలో జిల్లాల నిబంధనల విషయంలో రైతులకు వెసులుబాటు కల్పించాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో ధాన్యం కొనుగోలు అంశం ఒక ప్రహసనంగా మారి రైతులు నానా ఇబ్బందులు పడాల్సి వచ్చేదని, సీఎంఆర్ క్రింద కొనుగోలు చేసిన ధాన్యానికి 6 నుండి 8 మాసాల వరకు రైతులకు డబ్బులు చెల్లించకపోవడంతో రైతులు నానా ఇబ్బందులు పడేవారనిఈ నేపద్యంలో కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పౌరసరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్ చొరవతో, నాటి ప్రభుత్వం బకాయి పెట్టిన రూ 1674 కోట్ల బకాయిలను రెండు దఫాలుగా చెల్లించడం ఆనందదాయకం అన్నారు.తొలకరి పంటకు వెనువెంటనే 48 గంటలు అన్నది 24 గంటలలోనే కూటమి ప్రభుత్వం డబ్బు చెల్లించడం చూసామని, 2024 ఖరీఫ్ కాలానికి 5.5 లక్షల మంది రైతులకు రూ 7,564 కోట్లు 48 గంటల లోపే చెల్లించడం జరిగిందన్నారు. సభలో అనేకమంది పెద్దలు చెప్పినట్లుగా ధాన్యానికి గిట్టుబాటు ధర పెంచాల్సి ఉందని, ధాన్యం కొనుగోలులో విధించిన జిల్లాల పరిధిలో కొంత వెసులుబాటు కల్పించాల్సిన అవసరం కూడా ఉందని నల్లమిల్లి సభలో తేలిపారు. సభలో నల్లమిల్లి ఉదాహరణ ప్రస్తావిస్తూ అనపర్తి నియోజకవర్గంలోని పెదపూడి మండలం కాకినాడలో ఉందని, కానీ ఆ మండల రైతాంగానికి కాకినాడ జిల్లా రైస్ మిల్స్ చాలా దూరంలో ఉన్నాయని, ఆ రైతాంగానికి బిక్కవోలు మండలం రైస్ మిల్స్ చాలా దగ్గరగా ఉన్నాయని, జిల్లా పరిధి వెసులుబాటు ఇచ్చి వారికి బిక్కవోలులో అమ్ముకునే అవకాశం కల్పిస్తే ఆ రైతులకు సౌకర్యంగా ఉంటుందని వివరించారు. సదరు విషయాన్ని గతంలోనే మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్ళినా ఆచరణకు సాధ్యం కాలేదని సభలో తెలిపారు. రైతుల సౌకర్యం దృష్ట్యా, ప్రయోజనాల దృష్ట్యా జిల్లా పరిధిలో కాకుండా రైతులకు ఎక్కడ అమ్ముకోవడానికి సౌకర్యం ఉంటుందో దానికి వెసులుబాటు కల్పించమని సభ ద్వారా మంత్రికి విన్నవించుకుంటున్నానని సభాపతికి తెలిపారు.

నెల రోజుల్లో బీచ్ సుందరీకరణ పనులు పూర్తిచేసి సందర్శకులకు అందుబాటులో తీసుకురావాలి..

- జిల్లా కలెక్టర్ షణ్మోహన్.

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో(రామరాజు) మార్చి 6:-కాకినాడ ఎన్టీఆర్ బీచ్ సుందరీకరణ పనులు నెల రోజుల్లో పూర్తిచేసి సందర్శకులకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.గురువారం కాకినాడ రూరల్ సూర్యారావుపేట-ఎన్టీఆర్ బీచ్ లో జరుగుతున్న పనులను జిల్లా కలెక్టర్ షణ్మోహన్..పర్యాటక, కాకినాడ నగరపాలక సంస్థ, పంచాయతీ, కుడా తదితర శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. కాకినాడ సముద్ర తీర ప్రాంతంలో ప్రస్తుతం నిర్వహిస్తున్న వివిధ కార్యకలాపాలు, బీచ్ క్లీనింగ్,నూతనంగా చేపట్టబోయే వివిధ అభివృద్ధి కార్యకలాపాల పురోగతిపై జిల్లా కలెక్టర్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బీచ్ ప్రదేశాలలో నిర్వహిస్తున్న క్లీనింగ్ పనులు సవ్యంగా లేకపోవడంపై జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా సంబంధిత అధికారులు, ఓ%డ%మ్ ఆపరేటర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో బీచ్ ప్రాంతానికి వచ్చే సందర్శకులు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదించేందుకు అనువుగా బీచ్ పరిసరాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో కాకినాడ బీచ్ సుందరీకరణ, పరిసరాలు శుభ్రంగా

ఉంచడం వంటి పనులు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. అధికారులు మరింత దృష్టి సారించి నెల రోజుల్లో పనులను పూర్తిచేసి సందర్శకులకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలు అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సముద్ర తీర ప్రాంతాల అభివృద్ధి పనులు చేపట్టిందని ఆయన తెలిపారు. కాకినాడ బీచ్ పార్క్ కు వచ్చే సందర్శకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు తగు చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు వివిధ శాఖల అధికారులు ప్రణాళిక ప్రకారం పని చేయాలని జిల్లా

కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ప్లాస్టిక్, తూటు, ఇతర పిచ్చిమొక్కలు తొలగించి క్లీన్ అండ్ గ్రీన్ గా బీచ్ పార్క్ ఉండేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో ట్రైనీ ఐపీఎస్ సుస్మిత, కాకినాడ నగరపాలక సంస్థ ఎస్ఈ కామేశ్వరరావు, జిల్లా పర్యాటకశాఖ అధికారి పసుపులేటి పోశయ్య, అసిస్టెంట్ టూరిజం అధికారి వి.త్రిమూర్తులు, ఏపీటీడీసీ ఏఈ వెంకటేష్, కుడా ఈఈ రామారావు, జిల్లా పంచాయతీ సిబ్బంది ఇతర అధికారులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వంతో సంప్రదింపులు చర్చల ద్వారా నే ఈ సమస్యకు పరిష్కారం..

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్)మార్చి:06 విజయవాడ :విశ్వ విప్లవ నేత కామ్రేడ్ జోసఫ్ స్టాలిన్ వర్ధంతిని పురస్కరించుకుని నేడు విజయవాడ గాంధీ నగర్ ప్రెస్ క్లబ్ లో జరిగిన సామాజిక విప్లవ సభలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ , ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అడపా మోహన్ తో కలసి స్టాలిన్ చిత్ర పటానికి పూల మాలను వేసి నివాళులు తెలిపి విప్లవ జోహార్లు అర్పించారు అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి అడపా మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగంలో రిజర్వేషన్లు కాపాడుకుంటూ ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లకు చట్టం చేయాలని దేశ వ్యాప్తంగా సోషలిస్ట్ కూటమి చేపట్టిన కార్యక్రమాలకు ఎమ్మార్పీఎస్ తరపున సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. బ్యాంక్ రుణాలు పొంది ప్రభుత్వం నుండి పెద్ద ఎత్తున రాయితీలు ప్రోత్సాహకాలు,పొందుతున్న ప్రైవేట్ కంపెనీలు , రిజర్వేషన్ల ప్రాతిపదికన ఉద్యోగాలు ఇవ్వటం మాట ఏమో గానీ స్థానికులను పరిగణనలోకి తీసుకోకుండా స్థానికేతరులకు

నైపుణ్యం, ప్రతిభ, పేరిట ఉద్యోగాలు ఇస్తామనడం ఎంతవరకు సమంజసం అని సూటిగా ప్రశ్నించారు,ఏ ప్రైవేటు కంపెనీ 100 శాతం సొంత పెట్టుబడితో పరిశ్రమలను ఏర్పాటు చేయడం లేదన్నది వాస్తవం. పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్న సమయంలో పెద్ద ఎత్తున ప్రభుత్వం నుండి భూమి, నీరు, రోడ్లు, విద్యుత్ సహజ వనరులను పారిశ్రామిక అభివృద్ధి పేరుతో అతిచౌకగా దక్కించుకుంటుంది వాస్తవమేననిఅభిప్రాయపడ్డారు ఏది ఏమైనా నిర్మాణాత్మకమైన కార్యచరణ ప్రభుత్వంతో సంప్రదింపులు చర్చల ద్వారా నే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆయన తెలిపారు ఆ విధమైన కార్యక్రమాలలో మా వంతు పాత్ర పోషిస్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో పలువురు కుల సంఘ నాయకులు , తదితరులు ఉన్నారు.

పద్మశాలి మహాసభను విజయవంతం చేయాలి

రాజపేట,మార్చి6(నిజంచెప్పుతాం) హైదరాబాదులో ఈనెల 9న నిర్వహించే అఖిల భారత పద్మశాలి మహాసభను విజయవంతం చేయాలని,పద్మశాలి యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సామల భాస్కర్ అన్నారు .గురువారం రఘునాథపురం పద్మశాలి యువ నాయకుల ఆధ్వర్యంలో పద్మశాలి మహాసభ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ గత 103 సంవత్సరాల చరిత్ర గల అఖిలభారత పద్మశాలి సంఘం అని, తెలంగాణ ప్రాంత పద్మశాలి ఎనిమిదవ మహాసభ ఈనెల 9వ తేదీన హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరిగే 17వ అఖిలభారత పద్మశాలి మహాసభ మరియు 8 వ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభ లకు ఈ దేశంలోని 18 రాష్ట్రాల నుండి ప్రజా ప్రతినిధులు పద్మశాలి కుల బంధువులు అదేవిధంగా ఇక్కడి కార్యవర్గ సభ్యులు, తెలంగాణలోని 33 జిల్లాలలో నుండి పద్మశాలి బాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం

చేయాలన్నారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి, సహచర మంత్రివర్గ సభ్యులు హాజరవుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బల్ల సుదర్శన్, కటకం గణేష్, బల్ల గణేష్, బల్ల రాజు,చిప్ప సుదర్శన్, కటకం పృధ్వి,గోలి కిరణ్ కుమార్, వనం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ గేటు ముందున్న అసంపూర్తి డ్రైనేజీని త్వరగా పూర్తి చేయాలి...

చౌటుప్పల్,మార్చి6 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ గేట్ ముందు అసంపూర్తిగా ఉన్న డ్రైనేజి నిర్మాణం స్థానిక కాలనీల నుండి వస్తున్న మురుగునీరు సర్వీస్ రోడ్డు వెంట ప్రవహిస్తుండటంతో ఆ ప్రదేశాన్ని గురువారం బిజెపి నాయకులు సందర్శించారు. స్థానిక ప్రజలతో పాటు వాహనదారులకు, పాదచారులకు దుర్గంధ వాసన రావడంతో పాటు దోమలు విపరీతంగా ఉత్పత్తి చెందుతున్నాయన్నారు. డ్రైనేజ్ నిర్మాణ పనులు నత్త నడక నడుస్తున్న పట్టించుకునే అధికారులు, ప్రజాప్రతినిధులు లేరన్నారు.మున్సిపల్ కమిషనర్ కు అనేకసార్లు విన్నపించుకున్న ఉపయోగం లేదని,త్వరలో భారతీయ

జనతా పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సందర్శనలో దూదల బిక్షం గౌడ్,రమణగోని శంకర్,కంచర్ల గోవర్ధన్ రెడ్డి,పోలోజు శ్రీధర్ బాబు,కడారి కల్పన, కైరం కొండ అశోక్, బత్తుల జంగయ్య గౌడ్,రిక్కల సుధాకర్ రెడ్డి,ముత్యాల భూపాల్ రెడ్డి,ఊడుగు వెంకటేశం గౌడ్,కట్ట కృష్ణ,దిండు భాస్కర్,వబ్బు వంశీ,కడారి ఐలయ్య, తేలుకుంట్ల శ్రీధర్,వనం ధనంజయ,సప్పిడి లింగారెడ్డి,బాతరాజు లింగస్వామి,దూసరి సన్నీ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

దేశ సంపదను మోదీ అంబానీ అదానీలకు దోచి పెడుతున్నారు

- సమాజాన్ని మార్చడమే కమ్యూనిస్ట్ పార్టీ లక్ష్యం...
- ప్రజాస్వామ్య విప్లవం రావాలి, సామాజిక న్యాయం జరగాలి, సంపద అందరికి అందాలి...
- దేశానికి ఆర్ ఎస్ ఎస్ ప్రమాదకారి...
- రెండవ రోజు వర్క్ షాప్ లో వక్తలు

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా): సమాజంలో మార్పు తీసుకు వచ్చేందుకు కమ్యూనిస్టు పార్టీ కృషి చేస్తుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు మాజీ కమ్యూనిజం ఎడిటర్ ఎంసి వెంకటేశ్వర్లు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో జరుగుతున్న సిపిఐ జిల్లా కార్యకర్తల వర్కషాపులో ఆయన మాట్లాడారు. మూడు రోజుల శిక్షణా తరగతుల్లో భాగంగా రెండవ రోజు శుక్రవారం కులం, వర్గ, సామాజిక న్యాయం అనే అంశంపై ఆయన మాట్లాడారు.ఈ వర్కుషాపుకు సిపిఐ జాతయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. సిపిఐ జిల్లా ప్రదాన కార్యదర్శి తాటిపాక మధు శిణా తరగతులను పర్యవేక్షించారు. ఈ తరగతులకు ప్రజానాట్య మండలి అధ్యక్షులు ముప్పన కుమార్ అధ్యక్షత వహించారు. నేటి సమాజంలో నూటికి ఎనభ్భై శాతం మంది తమ రెక్కలపై ఆధారపడి జీవిస్తున్నారని, సంపద కొందరి చేతుల్లోనే ఉండి పోయిందన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీలో పని చేసే వారికి కొంత అవగహాన ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఒక్కొక్క సామాజిక వర్గంలోనూ అనేక కులాలు ఉన్నాయని గుర్తు చేసారు. దేశంలో శ్రమ చేసే వారికి గౌరవం ఇవ్వడంతో పాటు సంపదలో వాటా ఇవ్వాలన్నారు. భారత దేశంలో మొదట కులాలు లేవని, అయితే ఆర్యుల రాకతో చేసే పనిని బట్టి కులాలు ఏర్పడ్డాయన్నారు. దేశంలో ఉన్న ద్రావిడులను ఆర్యులు పధకం ప్రకారం దెబ్బకొట్టి వర్ణాలుగా విభజించారని, ఆతరువాత కులాలు ఏర్పడ్డాయన్నారు. కార్మిక సిద్ధాంతం కలిగిన కమ్యూనిస్ట్ పార్టీ బడుగు బలహీన వర్గాల వారికి అండగా ఉంటుందన్నారు. ఎస్.సి, బిసి, ఎస్.టి, పేదలు రాజ్యాధికారానికి చేరువకావాలన్నారు. ఆయా వర్గాలలో రాజకీయ చైతన్యం నింపి, నూతన సమాజ నిర్మాణానికి కమ్యూనిజం కృషి చేస్తుందన్నారు. యువతకు ఉపాధికల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్నారు.సమాజంలో ఆరు శాతం ఉన్న అగ్రవర్ణ కులాలు పాలన చేస్తున్నాయని, మిగిలిన 94 శాతం కులాలు పాలితులుగా ఉండిపోతున్నారని వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు, జగన్‌లు రెండు సామాజి వర్గాలకు రాష్ట్ర సంపదను దోచి పెడితే, ప్రధాని మోడీ అంబాని, ఆధాని లకు దోచి పెడుతున్నాడని విమర్శించారు. పేదలకు చిన్న చిన్న పధకాలతో అరకొర నిధులు ఇస్తూ మొత్తం దేశ సంపదనలో 98 శాతం పెట్టుబడి దారులకు దారా దత్తం చేస్తున్నారని అన్నారు. ప్రజల్లో చైతన్యం కలిగి ప్రభుత్వాలను నిలదీయాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పధకాలు కమ్యూనిస్టు ఉద్యమాల వలనేనని ఇది ప్రజల్లోకి తీసుకు వెళ్ళాల్సిన భాధ్యత ప్రతీ కమ్యూనిస్టుపై ఉందన్నారు. భారత దేశంలో కుల సంఘాలు లేని కులం ఒక్కటి కూడా లేదని పేర్కొన్నారు. ఎటు చూసిన కులం ఉందని అన్నారు. కులం , మతం పునాదులుగా నేటి పాలకులు రాజకీయాలు మార్చేసారని, ఇది సరైన విధానం కాదన్నారు. దీనికి వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ పోరాడుతుందన్నారు. సోషలిజం ద్వారానే ఈ సమాజానికి మేలు జరుగుతుందన్నారు. ప్రజాస్వామ్య విప్లవం ద్వారానే సమానత్వం, సోషలిజం సాధ్యమవుతాయని అన్నారు. ధనిక, పేద అనేది కర్మ సిద్ధాంతం ద్వారా వచ్చింది కాదన్నారు. అసలు కర్మ సిద్ధాంతం వాస్తవం కాదన్నారు. కులం శ్రమ విభజన ద్వారా వచ్చిందన్నారు. దీనికి మూలాలు వర్ణాలు, వర్గాలు, జాతులు అని గుర్తు చేసారు. మనిషి పుట్టినప్పుడు కులాలు లేవన్నారు. 40 వేల సంవత్సరాల క్రితం ఆధునిక మానవుడు వచ్చాక కులాలు వచ్చాయన్నారు. అయితే లక్ష సంవత్సరాల క్రితం మానవుడు ఉన్నాడని వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఐదు వేల సంవత్సరాల క్రితం సింధూ నగరికత వచ్చిందని, ప్రాచీన కాలంలో మానవుడు ఆహార సేకరణతోనే జీవించాడని, అసలు పంటలు లేవన్నారు. అస్సాం, మేఘాలయ, త్రిపుర వంటి రాష్ట్రాల ప్రజలు జపాన్ ప్రజల పోలికలు ఉంటాయన్నారు. ద్రావిడులు ధక్షిణాది రాష్ట్రాల వారని, ఆర్యులు ఇతర ప్రాంతాల నుండి వచ్చారని అన్నారు. వ్యవసాయం తెలిసిన మన దేశ ద్రవిడులను ఆర్యులు బానిసలుగా మార్చారని, తొలి రెండు వర్గాల మధ్య యుద్దాలు జరిగితే ఆ యుద్దాల్లో ఓడిపోయిన ద్రవిడులను బానిసలుగా మార్చారని అన్నారు. శ్రమను యుద్దాల్లో ఓడిపోయిన వారిని శూద్రులుగా చిత్రీకరించారని అన్నారు. వర్ణ వ్యవస్థలో క్షత్రియ, బ్రాహ్మణ, వైశ్య, శూద్రులుగా నాలుగు విభాగాలుగా విభజించారని చెప్పారు. పనిముట్లు వాడకం మొదలు పెట్టిన తరువాత ప్రజలు సంచార జీవనం నుండి స్థిర జీవనం ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. హిందు మతం కులాన్ని పుట్టించిందని, ప్రస్తుతం హిందూ మత పాలన సాగుతుందన్నారు. రాజ్యాంగం ప్రకారం కులం, మతం లేకుండా అందరికి సమాన అవకాశాలు సమానత్వం ఇవ్వాలన్నారు. వర్గ పోరాటాలతోనే పెట్టుబడిదారులను ఎదుర్కొనవచ్చు అన్నారు. సీపీఐ చరిత్ర ఉద్యమాలు అనే అంశంపై ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని రామారావు మాట్లాడారు. దీనికి ఏఐటీయూసీ నాయకులు జి ఏ రామారావు అధ్యక్షత వహించారు. చలసాని రామారావు మాట్లాడుతూ కొత్త సైద్ధాంతిక పోరాటం జరిగితే దేశంలో కులం, మతం, ప్రాంతాల వారీగా పాలన జరుగుతుందని, దీనిని అరికట్టేందుకు కొత్త శ్రైతాంధితిక పోరాటం చెయ్యాల్సి అవసరం వచ్చిందని కమ్యూనిజం సిద్ధాంత పత్రిక ఎడిటర్ చలసాని రామరావు పిలుపు నిచ్చారు. తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి సిపిఐ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కార్యకర్తల మూడు రోజుల వర్కుషాపు జరుగుతుందన్నారు. రెండవ రోజు శిక్షణా కార్యక్రమంలో భాగంగా సిపిఐ వందేళ్ళ ఉద్యమ చరిత్ర అనే అంశంపై రామారావు మాట్లాడారు. బిజెపి చేస్తోన్న అరాజక పాలనకు కమ్యూనిజమే ప్రత్యామ్నాయం అని ఆయన అన్నారు. వందేళ్ళ ఉద్యమ చరిత్రలో అనేక అనుభవాలు చూసిందన్నారు. పేద ప్రజల రక్షణే ద్వేయంగా కమ్యూనిజం నడుస్తోన్నారు. ప్రస్తుత పాలకులపై పోరాడాలంటే ప్రతీ కార్యకర్త సైతాంతిక పోరాటం చెయ్యాలని పిలుపు నిచ్చారు. ఆర్ ఎస్ ఎస్ చరిత్ర దాని పరిణామాలు అనే అంశంపై ప్రొఫెసర్ కె రాజశేఖర్ మాట్లాడారు ఈ తరగతులకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కె రాంబాబు అధ్యక్షత వహించారు. కె రాజశేఖర్ మాట్లాడుతూ ఆర్ ఎస్ ఎస్ పుట్టినప్పుడే మాకు కమ్యూనిస్ట్ లు ప్రధాన శత్రువులని చెప్పారని అన్నారు. దేశంలో ప్రజలను కులం, మతం పేరుతో విభజించి రాజకీయ లబ్ధికి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు ఈ దేశానికి ఆర్ ఎస్ ఎస్ చాలా ప్రమాదకారి అని అన్నారు. ఈ సమావేశములో సీపీఐ నగర కార్యదర్శి వి కొండల రావు, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కె శ్రీనువాస్, కె జ్యోతి రాజు, చింతల పూడి సునీల్, సప్ప రమణ, టీ త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

లంచం తీసుకుంటూ ఏసీబికి పట్టుబడ్డ చౌటుప్పల్ విద్యుత్ ఏడి శ్యాం ప్రసాద్

చౌటుప్పల్,మార్చి6 (నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని విద్యుత్ శాఖ ఏడి కార్యాలయం పై ఏసీబీ డీఎస్పీ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు.దండు మల్కాపురంలోని ఓ కంపెనీ యాజమాన్యం నుండి సోలార్ ప్రాజెక్టు కోసం ఎడి శ్యాం ప్రసాద్ 70 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

నూతన బీరప్ప గుడి నిర్మాణానికి భూమి పూజ

- పెద్ద కుర్మ మంత్రి పెద్దోల్ల యాదయ్య, కురుమ సంఘం సభ్యులు

మోటకొండూరు: మార్చి 06(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల పరిధిలోని తేర్యాల గ్రామంలో బీరప్ప గుడి కురుమ సంఘం ఆధ్వర్యంలో కుల దైవమైన బీరప్ప,అక్క మహంకాళి,బుగ్గ పోశమ్మ నూతన దేవాలయాల నిర్మాణానికి పెద్ద కుర్మ మంత్రి పెద్దోల్ల యాదయ్య ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మంత్రి సంజీవ,ఉపాధ్యక్షులు రేగు శ్రీహరి,కార్యదర్శి మంత్రి శ్రీను,కోశాధికారి బండ పాండురి,సభ్యులు మంత్రి సిద్దయ్య,మంత్రి నడిపొల్ల యాదయ్య, చిన్నం శ్రీశైలం,మంత్రి గణేశ్,మోటే ఐలయ్య,మరాఠి మల్లయ్య,మంత్రి సత్యనారాయణ,మంత్రి శ్రీశైలం,మంత్రి ఉప్పలయ్య,దయ్యాల జగన్నాథం,మంత్రి కృష్ణమూర్తి,మంత్రి పాండు,మంత్రి సోములు,కంచర్ల శ్రీకాంత్,రేగు పరుషరాములు,మంత్రి సతీష్,శీలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రాజపేట మండలంలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన



-విధుల్లో నిర్లక్ష్యం వహించిన మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ కి షాకోజ్ నోటీస్
-విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచన

రాజపేట,మార్చి6 (నిజంచెపుతాం)రాజపేట మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు.రోగులను అడిగి వైద్య సదుపాయాలపై ఆరా తీశారు, రోగులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఆసుపత్రిలో శానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలని ఎంపీడీవో కు సూచించారు. అనంతరం బొందుగుల గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించరు. కమలమ్మ అనే గర్భిణి ఆంటీ డి ఇంజక్షన్ ఇవ్వాలని అక్కడి మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ కోరగా ఆమె ప్రైవేట్ ఆసుపత్రిలో తీసుకోవాలని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈనెల 4వ తేదీ నుండి 6వ తేదీ వరకు పిఓ అధికారు నుండి ఎటువంటి అనుమతులు లేకుండా సెలవులలో ఉండడం పట్ల కలెక్టర్ మిడ్ వేల్ హెల్త్ ప్రొవైడర్ మానసకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల సందర్శించి పదవ తరగతి విద్యార్థులు రాస్తున్న ప్రీ ఫైనల్ పరీక్షలను పరిశీలించి, విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణత సాధించి. ఉన్నత స్థాయికి చేరుకోవాలని సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తాసిల్దార్ వెంకటేశ్వర రెడ్డి, ఎంపీడీవో నాగవేణి మరియు స్థానిక అధికారులు పాల్గొన్నారు.

మొదటి ప్రాధాన్యత మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి.. ఆ తర్వాతే ఏదైనా

- వేసవి దృష్ట్యా ఎక్కడ కూడా తాగునీటి సమస్య రావద్దు
- పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు జరగాలి
- చండూరు, చౌటుప్పల్ మున్సిపాలిటీ లలో మౌలిక సదుపాయాల కల్పన,అభివృద్ధి పనుల పై అధికారులతో సమీక్షలో..... కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

మునుగోడు మార్చి 06 (నిజం న్యూస్): పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు ఉండాలని అన్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి . మునుగోడు నియోజకవర్గంలోని చండూరు చౌటుప్పల్ మున్సిపాలిటీల లలో మౌలిక సదుపాయాల కల్పన, జరుగుతున్న అభివృద్ధి పనుల తీరుపై హైదరాబాదులో రెండు మున్సిపాలిటీల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు...వేసవి దృష్ట్యా తాగునీటి సమస్యలు రాకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు... ఇప్పటివరకు కొత్తగా నిర్మించిన ట్యాంకులు, పైపులైన్లు వాటి కనెక్టివిటీ, త్రాగునీటి వనరుల లభ్యత పై కులంకశంగా చర్చించారు...2035 వరకు చౌటుప్పల్ మున్సిపాలిటీ జనాభా రెండు లక్షలకు పైగా పెరుగుతుందని పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులు జరగాలన్నారు... చౌటుప్పల్ పట్టణంలోని రోడ్లన్నీ వెడల్పు చేయాలని 100 ఫీట్ల వెడల్పు, 80 ఫీట్ల వెడల్పు, 50 ఫీట్ల వెడల్పులలో రోడ్లు ఉండేలా ప్రణాళికలు జరగాలన్నారు... చిన్న కొండూరు రోడ్డును 80 ఫీట్ల వెడల్పు, తంగడపల్లి వలిగొండ రోడ్లను 100 ఫీట్ల వెడల్పుతో అభివృద్ధి చేసుకోవాలన్నారు... సర్వీస్ రోడ్ల వెడల్పు శాస్త్రీయంగా జరగలన్నారు.. చౌటుప్పల్ పట్టణంలోని ఊర చెరువు అలుగు ద్వారా వచ్చే నీటిని సర్వీస్ రోడ్ కింది నుండి బయటకు వెళ్లేలా ప్రణాళిక లు రూపొందించాలన్నారు..రెండు మున్సిపాలిటీలలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే చోట ఉండేలా ఇంటిగ్రేటెడ్ ఆఫీసెస్ భవనాలను నిర్మించుకోవడానికి కావలసిన స్థలాలను గుర్తించాలన్నారు..చండూర్ మున్సిపాలిటీలో జరుగుతున్న డ్రైనేజీ పనులు, తాగునీటి పైపులైన్ల పనుల అభివృద్ధి పై ఆరా తీశారు.. ప్రతి పట్టణంలో డ్రైనేజ్ చివర తప్పనిసరి గా ట్రీట్మెంట్ ప్లాంట్(ఎస్ డి పి) నిర్మించేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు... అభివృద్ధి పనుల ప్రణాళికలు మీరు రూపొందించండి.. వాటికి కావలసిన నిధుల సమీకరణ నేను చూసుకుంటానని అధికారులకు తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో చౌటుప్పల్ చండూరు మున్సిపాలిటీల అధికారులు పాల్గొన్నారు...

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

ఆడపడుచు పెళ్లికి ఆర్థిక సహాయం

వలిగొండ మార్చి 6 (నిజం చెపుతాంఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి ఆడపడుచు పెళ్లికి ఆర్థిక సహాయం చేశారు. మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన దేశగోని లక్ష్మమ్మ-కిష్టయ్యల కూతురు దేశగోని స్వాతి గురువారం జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకి పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, గ్రామ యువత, ఏజేఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం వెంటనే అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలను కేటాయించాలి

- ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఐదు లక్షలతో నుతన ఇల్లు నిర్మాణం చేసి అర్హులైన వారి అందించాలి..?

- సిపిఐ ఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 06(నిజం చెపుతాం)భువనగిరి పట్టణ పరిధిలోని స్థానిక 9వ వార్డులోని సింగన్న గూడెంలో పోరు యాత్ర సందర్భంగా భువనగిరి పట్టణంలోని 700సర్వే నెంబర్లు 105 మందికి పట్టా సర్టిఫికెట్లు ఇచ్చి 15 సంవత్సరాలు దాటుతున్న ఇంత వరకు ప్రభుత్వం వారికి భూమి చూపించ లేదని భువనగిరి పట్టణంలో కేంద్రంలో నిరు పేదలు వేలాది మంది కిరాయి ఇండ్లలో ఉండి వాళ్ళకి అద్దె చెల్లింపుల్లో భారంగా మారుతున్న ఎన్నికల సందర్భంగా ప్రభుత్వము ఇల్లు లేని నిరుపేదలకు స్థలం ఇచ్చి ఐదు లక్షలతో ఇల్లు నిర్మాణం చేస్తామని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. 15 సంవత్సరాల క్రితం 700 సర్వే నెంబర్లు 105 మందికి ఆర్డిఓ ద్వారా పట్టా సర్టిఫికెట్లు ఇచ్చిన వారికి ఆ స్థలంలో ఇల్లు నిర్మించాలని పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. లేనిపక్షంలో ప్రభుత్వా ఎమ్మార్వో కార్యాలయాన్ని దిగ్బంధం చేస్తామని ఆయన అన్నారు,ఇప్పటికైనా అధికారులు ఆ భూమిని చదును చేసి ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి చింతల శివ, బొంతల నరసింహ, రాములు,అండాలు, తదితరులు పాల్గొన్నారు.

ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవం

ఆలేరు మార్చి 6 (నిజం చెపుతాం) జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8వ తేదీ శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఆర్.పి.ఆర్.పి రెసిడెన్షియల్ పాఠశాలలో,నెహ్రూ యువ కేంద్ర యాదాద్రి భువనగిరి సౌజన్యంతో స్థానిక ఫ్రెండ్స్ క్లబ్ ఆలేరు ఆధ్వర్యంలో ఉదయం 9:00 గంటలకు జాతీయ మహిళా దినోత్సవం ను నిర్వహిస్తున్నట్టు ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

భారతీయ జనతా పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి గెలుపొందిన సందర్భంగా మిఠాయిలు పంపిణీ

- రాబోయే స్థానిక ఎన్నికల్లో కూడా బిజెపి పార్టీదే విజయం

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 06(నిజం చెపుతాం) భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి గెలుపొందిన సందర్భంగా స్థానిక వినాయక చౌరస్తా వద్ద బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి నీలం రమేష్ మాట్లాడుతూ... కరీంనగర్,నిజాంబాద్,అదిలాబాద్,మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రత్యార్థులపై చిన్నమైల్ అంజిరెడ్డి గెలుపొందడం చాలా సంతోషకరమని పట్టభద్రులు తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని ఈ గెలుపు రాబోయే స్థానిక ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు ఉత్సాహాన్ని అందిస్తుంది అని ఇదే ఉత్సాహంతో కార్యకర్తలు స్థానిక ఎన్నికలకు సన్నద్ధంగా ఉండాల్సిన సమయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ,ఎమ్మెల్సీ ఎన్నికల అసెంబ్లీ కన్వీనర్ చందా మహేందర్ గుప్తా,డి.లక్ష్మీనారాయణ, మేడి కోటేష్,ఎదగని సంతోష్ ,రత్నపురం శ్రీశైలం,రాళ్లబండి కృష్ణచారి,కొల్లోజు సతీష్,ఎండి మహమ్మద్, మంగు నరసింహారావు,పోతంశెట్టి భరత్,నాగు వినోద్, ఏర్పుల శివ,రావుల సంతోష్,కానుకుర్తి నవీన్,పిన్నింటి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బహుమతుల ప్రధానోత్సవానికి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు ఆహ్వానం

ఆలేరు మార్చి 6 (నిజం చెపుతాం) జనని స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ - 2025 ఫలితాలలో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రావాలని టాలెంట్ టెస్ట్ కన్వీనర్ కమలాకర్ ఆహ్వానించగా వారి ఆహ్వానం మేరకు శనివారం నాడు ఉదయం 11:00 విచ్చేయడానికి అంగీకారం తెలిపినట్లు తెలిపారు. ఆహ్వానించిన వారిలో జే.ఎస్.ఎస్ సంస్థ చైర్మన్ మైదం భాస్కర్,టాలెంట్ టెస్ట్ కన్వీనర్ కుంతావత్ కమలాకర్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం.ఏ.ఏజాజ్,సాగర్ రెడ్డి,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

గోవర్ధనగిరిధారి అలంకారంలో నరసింహుడు

-వైభవంగా యాదాద్రి బ్రహ్మోత్సవాలు

యాదగిరిగుట్ట,మార్చి 6(నిజంచెపుతాం)ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ప్రతిరోజు ఉదయం సాయంత్రం స్వామి అమ్మవార్లను వివిధ రకాల పుష్పాలతో అలంకరించి వాహన సేవలపై ఊరేగిస్తున్నారు. ఆరవ రోజు బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం లక్ష్మీ నరసింహ స్వామి వారు గోవర్ధనగిరి ధారి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వజ్ర వైడూర్యాలు, వివిధ రకాల పుష్పాలతో,నయన మనోహరంగా అలంకరించారు. మంగళ వాయిద్యాల నడుమ వేద మంత్రాలు, వేద పారాయణలతో.. స్వామివారిని ఆలయ మాడవీధుల్లో ఊరేగించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి సేవ వద్ద అర్చకులు గోవర్ధనగిరి ధారి అవతార విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈవో భాస్కరరావు, అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి, డిఇఓ భాస్కర శర్మ, ఏఈఓ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం సీనియర్ నాయకులు అల్లి శ్రీనివాస్ రెడ్డి మృతి..

- సంతాపం ప్రకటించిన సిపిఎం జిల్లా కమిటీ.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 6,(నిజం న్యూస్)సిపిఎం సీనియర్ నాయకులు, మహబూబాబాద్ టూ టౌన్ కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ అల్లి శ్రీనివాస్ రెడ్డి గురువారం మధ్యాహ్నం 3 గంటలకు యశోద హాస్పిటల్ లో తుది శ్వాస విడిచారు. వారి మృతి పట్ల సిపిఎం జిల్లా కమిటీ సంతాపం ప్రకటిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ తెలిపారు.శ్రీనివాస్ రెడ్డి గత రెండున్నర మాసాలుగా బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి కిమ్స్ యశోద హాస్పిటల్ లో వైద్యం పొందుతున్నారని తెలిపారు. కామ్రేడ్ శ్రీనివాసరెడ్డి విద్యార్థి దశ నుంచే వామపక్ష విద్యార్థి ఉద్యమంలోనూ తదనంతరం సిపిఎం పార్టీలో అనేక సంవత్సరాలుగా క్రమశిక్షణ గల కార్యకర్తగా తనకిచ్చిన బాధ్యతల్ని నిర్వర్తిస్తూ పార్టీ ఎదుగుదల కోసం పనిచేశారని, కామ్రేడ్ శ్రీనివాస్ రెడ్డి మరణ వార్త సిపిఎం పార్టీ శ్రేణులను దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. కామ్రేడ్ శ్రీనివాస్ రెడ్డి మరణం సిపిఎం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు మహబూబాబాద్ లోని వారి స్వగృహం నుండి అంతిమ యాత్ర జరుగుతుందని పార్టీ శ్రేణులు తరిలి రావాలని కోరారు.శ్రీనివాస్ రెడ్డి మృతికి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య, గునిగంటి రాజన్న, ఆకుల రాజు, కుంట ఉపేందర్, పార్టీ పట్టణ కార్యదర్శి బాణోత్ సీతారాం నాయక్ సంతాపం ప్రకటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా బిజెపి నాయకుల విజయోత్సవ ర్యాలీ

చౌటుప్పల్,మార్చి6 (నిజం చెపుతాం): తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీలో ఒకటి, పట్టభద్రులలో ఒకటి భారతీయ జనతా పార్టీ విజయం సాధించిన సందర్భంగా మరియు తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్సీ ప్రాతినిధ్యంలో అత్యధిక సీట్లను సాధించిన సందర్భంగా ఉపాధ్యాయులకు మరియు పట్టభద్రులకు ధన్యవాదాలు తెలిపి,విజయోత్సవాన్ని చౌటుప్పల్ పట్టణంలో గురువారం భారతీయ జనతా పార్టీ నాయకులు ర్యాలీ నిర్వహించి బాణాసంచ కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. చౌటుప్పల మున్సిపల్ మరియు మండలం బిజెపి పార్టీ నుండి నుండి ఉపాధ్యాయులకు పట్టబద్రులకు ధన్యవాదాలు తెలుపుతూ ఉపాధ్యాయ సమస్యలపై నిరుద్యోగ సమస్యపై భారతీయ జనతా పార్టీ నిరంతరం పోరాడుతూ మీకు అండగా ఉంటుందని తెలియ చేస్తూ భవిష్యత్తులో తెలంగాణలో అధికారంలోకి రాబోయే పార్టీ భారతీయ జనతా పార్టీ అట్టడుగు స్థాయి నుండి ప్రతి ఒక్కరి కిన్యాయం జరిగే విధంగా నీతివంతమైన పరిపాలన అందిస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో దూడల బిక్షం గౌడ్, రమణ గోని శంకర్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, కైరం కొండ అశోక్,కడారి కల్పన,పోలోజు శ్రీధర్ బాబు,బత్తుల జంగయ్య గౌడ్, ముత్యాల భూపాల్ రెడ్డి,రిక్కల సుధాకర్ రెడ్డి,ఉడుగు వెంకటేశం గౌడ్,కట్ట కృష్ణ కడారి ఐలయ్య,సప్పిడి లింగారెడ్డి,వనం ధనంజయ,తేలుకుంట్ల శ్రీధర్,బాతరాజు లింగస్వామి,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం సమాజం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం

మహమ్మద్ ఫరీద్, మానుకోట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 6,(నిజం న్యూస్)అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ ముస్లిం ప్రజల పట్ల విపరీతమైన ప్రేమ ఉన్నట్టు ప్రకటిస్తూ ముస్లిం సమాజం కొరకు అనేక వాగ్దానాలు చేయడమే కాకుండా మేనిఫెస్టోలో అనేక విషయాలను ప్రకటించింది. కానీ ఆచరణలో సంవత్సరం నర కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన తర్వాత ముస్లిం సమాజం కోసం ఆలోచించకపోగా ఇచ్చిన వాగ్దానం తుంగలో తొక్కింది.ఇందులో ముఖ్యంగా తెలంగాణ వ్యాప్తంగా ఉన్నటువంటి 14,000 మంది ఇమామ్ మౌజన్లకు నెలకు పదివేల రూపాయల జీవన భృతి కల్పిస్తామని మేనిఫెస్టోలో చెప్పి 5000 కూడా ఇవ్వడం లేదు. నాలుగు నెలల కాలంగా అది కూడా ఇచ్చిన పాపాన పోలేదు. ముస్లిం సమాజం జరుపుకునే అతిపెద్ద పవిత్రమైన రంజాన్ మాసం ప్రారంభమై న సమయంలో కూడా ఇమామ్ మౌజన్ల పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రభుత్వానికి తగదు.గతంలో ఉమ్మడి జిల్లాలకు రంజాన్ మాసం సందర్భంగా దావత్ ఏ ఇఫ్తార్ నిమిత్తం 30 లక్షల రూపాయల నిధులు వచ్చేది. కానీ గత సంవత్సరం నిధులకు గండి కొట్టి ఈ సంవత్సరం కూడా నిధులు మంజూరు చేయకుండా ముస్లిం సమాజం పట్ల సవతి తల్లి ప్రేమను ఈ ప్రభుత్వం నిరూపించుకుంది.అంతేకాకుండా పేద ముస్లిం కుటుంబాలకు పండగ సందర్భంగా ఇచ్చే తోఫా లను కూడా అందించలేనంత అసమర్థ స్థితిలో ప్రభుత్వము ఉంది.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇమామ్ మౌజన్లకు 10000 రూపాయలు, పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాలు, దావత్ ఏ ఇఫ్తార్ కు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నాను. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఏర్పడుతున్న కరెంటు కోతల్ని నిలిపివేయాలని, మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరుతున్నాం.

కండువా కప్పి.. సాధారణంగా ఆహ్వానించి..

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) మార్చి 6: భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పొన్నం బిక్షపతి గౌడ్ కండువా కప్పి బుర్రి కుమార స్వామి, రేణి కుంట్ల సునీల్ లను బహుజన్ సమాజ్ పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు రాజ్యాధికారం వైపు పయనించాలని రాజ్యాధికారం అందిన రోజే నిజమైన పాలకులు అవుతామని, అగ్రవర్ణ కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. కుమారస్వామి మాట్లాడుతూ నన్ను పార్టీలోకి ఆహ్వానించిన బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్, బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఓంకార్, బీఎస్పీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి వేల్పుగొండ మహేందర్ లకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి క్షేత్రస్థాయిలో పనిచేస్తానని అన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థులు మల్కా కొమురయ్య, అంజి రెడ్డి గెలుపొందిన శుభ సందర్భంగా బాణసంచా కాల్చి సంబరాలు

మోటకొండూరు: మార్చి 06(నిజం చెపుతాం) కరీంనగర్,ఆదిలాబాద్, నిజాంబాద్,మెదక్, ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీలు ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మల్కా కొమురయ్య పట్టభద్రులు ఎమ్మెల్సీగా అంజి రెడ్డి గెలుపొందిన శుభ సందర్భంగా మోటకొండూరు మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ మోటకొండూరు మండల పార్టీ అధ్యక్షులు యెల్లంల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చి సంబరాలు చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పీసరి తిరుమల రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు చిర్ర రవీందర్,జిల్లా కౌన్సిల్ మెంబర్ తండా కృష్ణ, కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి పాశం కృష్ణారెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు అనంతుల పాండు రంగారెడ్డి, మండల నాయకులు ఆలేటి నాగరాజు,పల్ల జితేందర్ రెడ్డి,బాల్ద నర్సింహులు,భూమండ్ల సతీష్,సుల్తాన్ మహేందర్,బిజెపి నాయకులు శనివారం ప్రదీప్,భూమండ్ల మురళి, పెరబోయిన నరేష్,రేగు మల్లేష్,గుర్రం అంజిరెడ్డి,తొడిగల నరేందర్ రెడ్డి,భూత్ అధ్యక్షులు నుచ్చు క్రాంతి కుమార్,పూర్ణ తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

గార్ల రైల్వే స్టేషన్ లో మణుగూరు ఎక్స్ ప్రెస్ హాల్టింగ్ పునరుద్ధరణ

గార్ల, మార్చి 6, నిజం న్యూస్:- నైజం నవాబు కాలం నుండి చెప్పుకోదగ్గ గార్ల రైల్వే స్టేషన్ లో దాదాపు 20 నెలల పాటు మనుగూరు ఎక్స్ ప్రెస్ హాల్టింగ్ కొనసాగినది. గత నెలలో అట్టి హాల్టింగ్ రైల్వే అధికారులు రద్దు చేసినట్లు తెలియపరిచిన పిదప మండలంలోని అఖిలపక్ష కమిటీ మరియు ప్యాసింజర్ కమిటీ తరపున స్థానిక రైల్వే అధికారులకు మరియు సంబంధిత స్థానిక ఎంపీ బలరాం నాయక్, చొరవ, మరియు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య రిప్రజెంటేషన్ సంబంధిత రైల్వే అధికారులను కలవడం, మీదట రైల్వే అధికారులు మరో ఆరు నెలల పాటు పునరుద్ధరణ చేస్తున్నట్లు, కొనసాగేటట్లు తెలిపినారు. రైల్వే టికెట్లు అదనంగా స్టేషన్ కు తగ్గట్లుగా ఉన్నట్లయితే అట్టి హాల్టింగ్ పునరుద్ధరణ చేస్తామని సంబంధిత రైల్వే అధికారులు ద్వారా తెలియ వచ్చింది.

క్రిటికల్ కేర్ యూనిట్ ను పరిశీలించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 06 (నిజం చెపుతాం)నర్సింగాయపల్లి ఎం సి హెచ్ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్ భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. వేగంగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఏమాత్రం ఆలస్యం చేయవద్దని చెప్పారు. మార్చి చివరిలోపు పనులను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిజిఎంఎస్ఐడిసి ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఉమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, ఎం సి డి ప్రోగ్రాం అధికారి రామచందర్, ఇతర వైద్యశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మనం మ్యారేజ్ బ్యూరో ఓపెనింగ్ రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ రిపోర్టర్ 06(నిజంచెపుతాం) నాగర్ కర్నూల్ లో స్నేహితులు ఇద్దరు పాలేపు శ్రీహరి, నరసింహ అందరికి అందుబాటులో కేవలం వేయి రూపాలతో మనం మ్యారేజ్ బ్యూరో ఓపెనింగ్ జరిగింది. ఈ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ శాసన సభ్యులు ముఖ్య అతిథి గా రావడం జరిగింది. ఇందులో భాగంగా మార్కెట్ చెర్మెన్ .రమణారావ్,మాజీ సర్పంచ్ గోవిందచారి, శ్రీనివాసులు,నిజం ఖాన్ ,మండల్ అధ్యక్షులు కోటయ్య, శ్రీనివాసులు,కృష్ణారెడ్డి, రాములు, శేఖర్, మలేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు హెల్మెట్ బహుకరణ

- టైలర్ నానమోనిమన్యం

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 06 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ సారు స్ఫూర్తితో ప్రేమ్ టైలర్స్ నానమోని మన్నెం,సమాజ సేవ చేస్తూ నూతన వధూవరులకు వినూత్న కానుకగా హెల్మెట్ బహుకరణ.వనపర్తి జిల్లా కేంద్రంలోని పీర్ల గుట్టకు చెందిన నవ వధువులు శ్రీకాంత్, లక్ష్మి వివాహము నేడు గురువారం బీచుపల్లి శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం. నందు జరిగిన పెళ్లి కార్యానికి ఆయన సమాజ సేవ చేస్తున్న ప్రేమ్ టైలర్స్ నానమోని మన్నెం హాజరై వధువు వరులకు ఇద్దరికీ హెల్మెట్ ప్రధానం చేసిండు.ఇట్టి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదంలో ఎక్కువ శాతం యువకులే హెల్మెట్ ధరించడం లేకపోవడంతో. చాలామంది మృత్యువార్తపడుతూ తలలకు గాయాలై ఆసుపత్రి పాలై చికిత్స పొందుతూ తమ తల్లిదండ్రులను అప్పులు తెచ్చి తమ కుమారులకు చికిత్స చేస్తూ ఫలితం లేకపోవడంతో మృత్యువార్త పడుతూ మన తల్లిదండ్రులకు మనం అప్పులు మిగిలిస్తూ దుఃఖం సముద్రంలో మన తల్లిదండ్రులను పడిలివేలిపోతున్నాం.అందుకు తనవంతుగా అనేక కార్యక్రమంలో. హెల్మెట్ ప్రధానం చేస్తూ, అలాగే ప్లాస్టిక్ కవర్లు వాడరాదని పలు కార్యక్రమంలో అవగాహన ఇట్టి కార్యక్రమంలో నానమోని చంద్రయ్య.రాజ్యలక్ష్మి,స్వాతి, సుజాత,

ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పేరుతో ముందస్తు అడ్మిషన్ చేస్తున్న స్కూల్ గుర్తింపును రద్దు చేయాలి

- ఎల్కేజీ కే లక్షల రూపాయలు వసూలు చేస్తు జలగ లాగా తల్లిదండ్రుల రక్తం తాగుతున్న యాజమాన్యం పై కఠినమైన చర్యలు తీసుకోవాలి.!!
- డి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు కెలోత్ సాయి కుమార్, గుగులోతు సూర్య ప్రకాష్..!
- మహబూబాబాద్ లో డిల్లి పబ్లిక్ స్కూల్ పేరుతో వెలసిన పోస్టర్లను తీసివేయాలి.....!
- డి ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సూపరింటెండెంట్ గారికి వినతి పత్రం తో పాటు సమాచార హక్కు చట్టం కింద పిర్యాదు అందజేశారు.!

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 06, (నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఇంటర్నేషనల్ హంగులతో చదువు చెప్తున్నామని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పేరుతో వెలసిన పోస్టర్లను తక్షణమే తీసేయాలని, అదేవిధంగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న యాజమాన్యంపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని తక్షణమే గుర్తింపు రద్దు చేయాలని డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(డి ఎస్ ఎఫ్ ఐ) ఆధ్వర్యంలో సూపరింటెండెంట్ గారికి వినతిపత్రం అందజేశారుఈ సందర్భంగా డీఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు కెలోత్ సాయి కుమార్, గుగులోతు సూర్య ప్రకాష్ లు మాట్లాడుతూ ఒక్కొక్క అడ్మిషన్ కు 10 వేల రూపాయల చొప్పున, రిజిస్ట్రేషన్ ఫీజుకు 600 రూపాయల చొప్పున కార్పొరేట్ ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో డొనేషన్లు వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.మహబూబాబాద్ జిల్లాలో దాదాపు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులే, గిరిజన విద్యార్థుల ఎక్కువగా ఉంటారని వారి వద్ద నుండి లక్షల రూపాయలు వసూలు చేసి తల్లిదండ్రుల నుండి జలగలాగా రక్తం తాగుతున్నారని అని, విద్యాహక్కు చట్టానికి పూర్తిగా తుంగలో తొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారుజీవో నెంబర్ 1 ప్రకారం ప్రతి ప్రైవేటు పాఠశాలలోనూ గవర్నింగ్ బాడీ ఉండాలని, ఫీజుల వివరాలను పాఠశాలల నోటీసుబోర్డులోప్రదర్శించాలనివచ్చిన ఫీజులో కేవలం ఐదు 5% శాతమే లాభాలు పొందాలని, 15 శాతం శాతం నిర్వహణ ఖర్చులకు ఉపయోగించాలని, 15శాతంనిర్మాణాలు,స్థలం,ఫర్నిచర్,50 శాతం వేతనాలు,15 శాతం ఉపాధ్యాయుల గ్రాట్యూటీ, పీఎఫ్, బీమ తదితర వాటికి ఖర్చు చేయాలని అన్నారు.ఇన్ని నిబంధనలు వున్న ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు అమలు చేయడం లేదని, విద్యాహక్కు చట్టని పూర్తిగా తుంగలో తొక్కుతున్నారని అటువంటి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనియెడల భారత ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ పోరాటస్ఫూర్తితో శ్రామిక మహిళా హక్కుల కోసం ఉద్యమిద్దాం

- సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి

సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని ఆఫీసులో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రామిక మహిళ జిల్లా సదస్సు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ధార స్నేహబిందు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాసు మాధవి మాట్లాడుతూ, తమపై జరుగుతున్న దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా పని గంటల తగ్గింపుకై, పని పరిస్థితుల మెరుగుకై, వేతనాల పెంపుకై, ఓటు హక్కుకై శ్రామిక మహిళా లోకం సుదీర్ఘ పోరాటాల ఫలితంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పడిందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి 115 ఏండ్ల చరిత్ర ఉందని, అంతకన్నా ఎక్కువ చరిత్ర ప్రపంచ వ్యాప్తంగా మహిళల పోరాటాలకు ఉందన్నారు. తరతరాల నుండి మన సమాజంలో ఆర్థిక అసమానతలు తీవ్రస్థాయిలో వేళ్ళూలుకొని ఉండటం మూలాన మహిళలు అవమానాలకు, హింసకు, దాడులకు గురౌతున్నారని తెలిపారు. శాస్త్ర,సాంకేతిక రంగాలలో ఎంతో పురోగతిని సాధించామని అభివృద్ధి వైపుకుదూసుకుపోతున్నామని నపాలకులుచెప్పుకుంటున్నప్పటికీ ఆడ పిల్లలపై, మహిళలపై అత్యాచారాలు, హింసాత్మక దాడులు, ప్రేమోన్మాద హత్యలు పెరుగుతున్నాయని, ఖాప్ పంచాయతీల పేరిట, పరువు హత్యల పేరిట, వరకట్న దురాచారాల పేరిట, గృహ హింస పేరిట భారతదేశ వ్యాప్తంగా దళిత, వెనుకబడిన, ముస్లిం, మైనారిటీ, గిరిజన, ఆదివాసీ మహిళలపై అమానుషంగా దాడులూ, హింస పెచ్చరిల్లుతుందన్నారు. ప్రభుత్వాలుమహిళాభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నామని చెప్పుక తిరుగుతున్నప్పటికీ శ్రామిక మహిళలకు విద్య, వైద్యం, ఉపాధి కల్పనలో ప్రభుత్వం మొండిచెయ్యే చూపెడుతుందన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న నిరుద్యోగం, ఆకలి, పేదరికం, ఆదాయ అసమానతలు, శ్రమదోపిడీ వల్ల శ్రామిక మహిళలుకునారిల్లిపోతున్నారు. ఒకవైపు చేద్దామంటే పని దొరకకపోవడం, పని దొరికినా తక్కువ వేతనాలు, అధిక పనిగంటలు, పని ప్రదేశాలలో లైంగిక వేధింపులు వంటి అనేక సమస్యలు మహిళలను వెంటాడుతున్నాయి. అందుకే అంతర్జాతీయ మహిళా దినోత్సవ పోరాట స్ఫూర్తితో సమాజంలో గౌరవంగా జీవించడం కోసం, ఉపాధికోసం, పని భద్రత కోసం, సమాన పనికి సమాన వేతనాల కోసం, ఉచిత విద్య-వైద్యం కోసం, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా మహిళా హక్కుల కోసం పురుషులను కలుపుకొని ఉద్యమించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుల రాజు కుంట ఉపేందర్ సహాయ కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న, ఉపాధ్యక్షులు బెస్త సంపూర్ణ, నాయకులు లలిత, సంధ్య, సలీమా, జ్యోతి, శ్రావణి, ఉమ, వీరలక్ష్మి, అనురాధ, కాంతి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

మృతి చెందిన బానోత్ సుఖ్యా కుటుంబానికి 25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి...

- గాయపడిన కూలీలకు కార్పొరేట్ వైద్యంతో పాటు 10 లక్షల ఆర్థిక సహాయం చేయాలి...
- క్షతగాత్రులకు తక్షణ వైద్య సదుపాయం అందించాలి
- బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి .

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మార్చి 6 (నిజం న్యూస్)బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ వరంగల్ జిల్లా చెన్నారావుపేట జీడిగడ్డ తండాకి చెందిన మిర్చి పంట ఏరే వ్యవసాయ కూలీలు నర్సంపేట మండలం ఇటుకాల పల్లి ప్రాంతానికి ప్రయాణం చేస్తునటువంటి ఆటో వాహనం బోల్తా పడి భూక్యా సుఖ్య అనే వ్యవ సాయ కూలీ మరణించడం జరిగిందీ.మరణించిన భూక్య సుఖ్య కుటుంబానికి ప్రభుత్వం 25 లక్షల ఎక్స్ గ్రెషియా అందించి ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.మిగతా ముగ్గురు కూలీలు సీరియస్ గా ఉండడంతో వరంగల్ ఎంజీఎం కి తరలించడం జరిగిందీ..వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న కూలీల ఆరోగ్య పరిస్థితిని ఎంజీఎం సూపర్డెంట్ తో ఫోన్లో మాట్లాడి తెలుసుకున్నారు అనంతరం వారికి తక్షణం వైద్యసాయం అందించాలని కోరారు.మిగత 36 మంది కూలీలు కాళ్ళు, చేతులు విరిగి , వివిధ గాయాలతో నర్సంపేట ఏరియా ఆసుపత్రిలో చికిత్స తీసుకు%శ%టున్నారు..చనిపోయిన కూలీ కుటుంబ బాధ్యత ప్రభుత్వమే వహించాలి.గత మూడున్నర సంవత్సరాల క్రితం కేసీఆర్ గారి ప్రభుత్వము ఉన్నపుడు నర్సంపేట ప్రాంత వైద్య , సహకారం కొరకు కార్పొరేట్ వైద్యం అందిచాలనే లక్ష్యం తో మెడికల్ కళాశాల, అతి పెద్ద దవాఖాన అందుబాటులోకి తీసుకు రావడం జరిగింది.. ఇవాళ మార్పులో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన ఆసుపత్రుల్లో వైద్యులందరూ ఉన్న ఎలాంటి ఉపయోగాలు లేకుండా ఉంది..జీడిగడ్డ తండాలో 40 మంది ముత్తోజి పేట ప్రాంతంలో 12 మంది ప్రయాణికులకు గాయలవ్వడం జరిగింది..ఇలాంటి పెద్ద ఘటనలు జరిగినపుడు , ఇంత పెద్ద వ్యవస్థను ఉండి కూడా ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం వైద్యం అందించలేకపోతోంది.కబ్జాలు కాంట్రాక్టుల పైన ఉన్న శ్రద్ధ పేద ప్రజలకు వైద్యం అందించడంలో లేకపోవడం దురదృష్టకరం.లక్షల మందికి వైద్య సాయాన్ని అందించే అతిపెద్ద మెడికల్ వ్యవస్థను పట్టించుకోకపోవడం, ఎలాంటి సమీక్షలు జరపకపోవడంతో ప్రజలు ఆరోగ్య సేవలకు దూరమవుతున్నారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, మాజీ కౌన్సిలర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి, పట్టణ పార్టీ బాధ్యులు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

గంజాయి అక్రమ రవాణాను అడ్డుకున్న పోలీసులు

- నిందితుని నుండి 5,05,100/- రూపాయల విలువ గల 10 కిలోల 102 గ్రాముల గంజాయి ఒక సెల్ ఫోన్ స్వాధీనం .
పి సర్వయ్య, సీఐ రూరల్ మహబూబాబాద్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 6,(నిజం న్యూస్). మహబూబాబాద్ పట్టణం లోని శనిగాపురం రోడ్డులోని బాలాజీ గార్డెన్ క్రాస్ రోడ్డు వద్ద పై అధికారుల పై అధికారుల ఆదేశాల మేరకు వాహనాలు తనిఖీ చేయుచుండ గాబుధవారం రోజున మధ్యాహ్నం 03:30 గంటలకు ఒక మగ వ్యక్తి ఒక బ్యాగ్ తో ఉండి అనుమానాస్పదంగా పారిపోతుండగా అతనిని పట్టుకొని ఎందుకు పారిపోతున్నావని అడగగా అతను భయపడుతూ, సరియైన సమాధానం చెప్పకపోవడంతో వెంటనే ఇద్దరు పంచుల సమక్షంలో అతనిని విచారించగా తన పేరు 1) బరున బరడ్ తండ్రి పేరు సంతోష్ బరడ్, వయసు: 25 సంవత్సరాలు, కులం బరడ్, వృత్తి: కూలి, నివాసము: బడఖరిడ, బానే మండలం, గంజాం జిల్లా, ఒడిశా రాష్ట్రం అని తెలిపి అతను సూరత్ లో కూలి పనులు చేయగా వచ్చే డబ్బులు సరిపోక పోవడంతో సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ఒడిస్సా నుండి గోపాల్ అనే వ్యక్తి వద్ద నుండి తక్కువ ధరకు 10.102 కేజీ ల గంజాయిని కొని దానిని సూరత్ లో అధిక ధరకు అమ్ముటకు విజయవాడ మీదుగా వెళుతుండగా మహబూబాబాద్ వద్ద ట్రైన్ లో పోలీసులు తనిఖీ చేయుచున్నారని భయపడి మహబూబాబాద్ లో ట్రైన్ దిగి తొర్రూర్ మీదుగా వరంగల్ వెళ్ళుటకు గుర్తు తెలియని ఆటో ఎక్కగా బాలాజీ గార్డెన్ క్రాస్ రోడ్ వద్ద పోలీసులు తనకి చేయుచున్నారని ఆటో దిగి పారిపోయే ప్రయత్నం చేయగా అతని వద్ద నుండి రూరల్ ఎస్సై వి. దీపిక, తమ సిబ్బంది వి.అశోక్, జి. రవి, వి.ఉమ, బి.బాలరాజ్, ఎన్. లింగారావు, జి.సంతోష్ కుమార్ , జి. కిషన్ అను వారుపై నిందితుడిని రూరల్ పిఎస్ కు తీసుకుని రాగా ఏఎస్ఐ జాకీర్ నిందితునిపై కేసు నమోదు చేయనైనది. పై నిందితుని వద్దనుండి 10 కేజీల 102 గ్రాముల గంజాయి ఒక మొబైల్ ఫోన్ స్వాధీన పరచుకోనైనది. రూరల్ సీఐ పి.సర్వయ్య నిందితుడిని రిమాండ్ కు పంపనైనది. చాకచక్యంగా వ్యవహరించి గంజాయిని పట్టుకున్న రూరల్ సీఐ పి. సర్వయ్య ని, రూరల్ ఎస్ఐఐ దీపిక, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించినారు.

ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 06 (నిజం చెపుతాం) గురువారం కొత్తకోట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును, పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పించిన మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లను అనుమతించవద్దని జిల్లా కలెక్టర్ సూచించారు. పరీక్ష కేంద్రంలో పరీక్షకు ఎంతమంది హాజరయ్యారని ప్రశ్నించగా 183 మందికి గాను, 179 మంది హాజరైనట్లు చీఫ్ సూపర్డెంట్ తెలిపారు.తహసిల్దార్ వెంకటేశ్వర్లు, చీఫ్ సూపర్డెంట్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వేగంగా ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 06 (నిజం చెపుతాం)గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఉపాధి హామీ పనులు, బ్యాంకు లింకేజీ రుణాల అంశాలపై ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏపీఎంలతో మండలాల వారీగా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపికై మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణం ప్రారంభం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను ఆదేశించారు. లబ్ధిదారులందరికీ ఆయా గ్రామాల్లో గ్రామ పంచాయతీ సమావేశాలు నిర్వహించి, ఇళ్ల నిర్మాణం పై అవగాహన కల్పించాలన్నారు. లబ్ధిదారులందరినీ సమావేశానికి పిలిపించి వేగంగా వారు ముగ్గు పోసుకుని కొత్త ఇల్లు నిర్మాణం ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇళ్ల నిర్మాణం ప్రారంభించడానికి లబ్ధిదారులకు ఏమైనా ఆర్థిక సమస్యలు ఉంటే స్వయం సహాయక మహిళా బృందాల ద్వారా ఏదైనా రుణం ఇప్పించేందుకు సహకరించాలన్నారు. అన్ని మండల కేంద్రాల్లో వేగంగా ఇందిరమ్మ ఇల్లు నమూనా ఇంటి నిర్మాణాలు పూర్తిచేయాలని సూచించారు. ఇంకా ప్రారంభానికి నోచుకోని మండలాల్లో స్థలాలు గుర్తించి, అప్పగించాలని

రెవెన్యూ అధికారులకు సూచించారు.రాబోయే రెండు మూడు రోజుల్లో అధిక సంఖ్యలో లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా చూడాలని ఎంపీడీవోలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించడానికి వీల్లేదని సూచించారు.ఉపాధి హామీ పనులకు సంబంధించి కూలీలు పనిచేసే ప్రదేశాల్లో వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఎండలు ముదురుతున్న తరుణంలో పని ప్రదేశాల్లో నీటి సౌకర్యం, నీడ ఏర్పాట్లు, ఓ ఆర్ ఎస్ అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. అదేవిధంగా జిల్లాలో లేబర్ మొబిలైజేషన్ పెంచాలని సూచించారు. కొత్తగా

ఏవైనా పనులను గుర్తించి మ్యాన్ డేస్ లక్ష్యం పూర్తయ్యేలా కృషి చేయాలన్నారు. వన మహోత్సవంలో భాగంగా నాటిన మొక్కలకు సంబంధించి సర్వైవల్ రిపోర్ట్ సమర్పించాలని చెప్పారు.ఇక మహిళా స్వయం సహాయక సంఘాలకు సంబంధించి బ్యాంకు లింకేజీ రుణాల విషయంపై పెండింగ్ టార్గెట్ ను ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని ఆదేశించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఉమాదేవి, జిల్లా పంచాయతీ అధికారి సురేష్, గృహ నిర్మాణ శాఖ అధికారులు పర్వతాలు, వితోబా, ఎంపీడీవోలు, ఎంపీడీవోలు, ఏపీఎంలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ

- ఇంటర్మీడియట్ పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 06 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా కేంద్రంలో ఉన్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాలు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, మరియు తదితర పరీక్ష కేంద్రాలను పరిశీలించి పరీక్షలు జరుగుతున్న తీరును విద్యార్థులు హాజరు తదితర అంశాలను పరీక్షకేంద్రాల నిర్వహకులను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి తగు

సూచనలు సలహాలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షలు జరిగే సమయంలో సిబ్బంది అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రాలకు పేపరు వచ్చేటప్పుడు తీసుకొని వెళ్లేటప్పుడు తప్పకుండా పోలీసు ఎస్కార్ట్ ఉండాలని సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో అధికారులు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ, క్రిష్ణ, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్ తదితరులు ఉన్నారు.

చీర్కపల్లి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

- భూమి పూజ చేసిన లబ్ధిదారులు
- దొడ్ల వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 06 (నిజం చెపుతాం)చీర్కపల్లి గ్రామంలో నేడు తెలంగాణా ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు, ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం అని ఎలక్షన్ ముందు నిరుపేదలకు మాట ఇచ్చింది, ఆమాట నెరవేర్చే సందర్భంగా మా చీర్కపల్లి గ్రామం లోని నిరుపేదలైన వారికి 65 ఇండ్లను వనపర్తి శాసనసభ్యులు తుడి మేఘా రెడ్డి మంజురు చేయించడం జరిగింది,ఇందులో భాగంగా మా గ్రామం లో ఇదిరమ్మ ఇండ్లకు (మార్కింగ్)ముగ్గు వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్ల వెంకటస్వామి,జి పర్శరాములు అధ్యక్షులు జే. మల్లయ్య యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు,పి.రవి.కే. స్వామి రెడ్డి, 6.జి రాజేష్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు , గ్రామ కార్యదర్శి బంగారం. శ్రీనివాసులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డికి, మరియు ఎమ్మెల్యే మేఘా రెడ్డికి, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ మంద సత్య శీల రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, క్యాన్సర్ వంటి రోగాలు రాకుండా కాపాడుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 06 (నిజం చెపుతాం)మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ,జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని నరసింగాయ్ పల్లి లో ఉన్న ఎం సి హెచ్ లో మహిళా సిబ్బందికి ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై తప్పనిసరిగా ప్రత్యేక దృష్టి సారించి క్యాన్సర్ వంటి రోగాలు దరి చేరకుండా కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం మన ప్రభుత్వ ఆసుపత్రిలో అనేక రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డయాబెటిస్, రొమ్ము క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్, విటమిన్ డి 3, విటమిన్ బి12, థైరాయిడ్ వంటి వ్యాధులకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ పరీక్షలను మహిళా ఉద్యోగులు అందరూ తప్పనిసరిగా వినియోగించుకుని తమ ఆరోగ్యంపై దృష్టి సారించాలాన్నారు.ప్రస్తుతం మహిళల్లో రొమ్ము క్యాన్సర్

అనేది ప్రధాన సమస్యగా మారిందని, దీన్ని ముందుగానే గుర్తించడం ద్వారానే అరికట్టడం సాధ్యమని చెప్పారు. క్యాన్సర్ మహమ్మారిని స్క్రీనింగ్ ద్వారా ముందుగానే గుర్తించినట్లయితే ప్రాణానికి ముప్పు లేకుండా కాపాడుకోవచ్చని చెప్పారు. స్క్రీనింగ్ ద్వారా ఒకవేళ వ్యాధి నిర్ధారణ అయితే జీవనశైలిలో మార్పులు చేపట్టి, లేదా చికిత్స తీసుకుని ప్రాణాలను కాపాడుకోవచ్చు అని చెప్పారు. కాబట్టి ఈ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ప్రస్తుతం జిల్లాలో పిహెచ్సి ల స్థాయిలోనే మంచి సౌకర్యాలు

అందుబాటులో ఉన్నాయని, వాటిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని చెప్పారు. జిల్లాలోని ఎన్ ఆర్ సి సెంటర్ ద్వారా 400 మంది సామ్, మామ్ పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచినట్లు చెప్పారు.ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమంలో పరీక్షలు చేయించుకునేందుకు అంగన్వాడీ టీచర్లు, ఏపీఎంలు, సీసీలు, స్వయం సహాయక మహిళా బృందాలకు చెందిన మహిళలు తదితరులు హాజరయ్యారు.

కొండన్నగూడ గ్రామంలో అగ్ని ప్రమాదం

- అగ్నికి ఆహుతైన నాలుగు ఎకరాల కంది పంట

షాద్ నగర్ నిజం చెపుతాం మార్చ్ 6 ఓ రైతు తన పొలాన్ని చదును చేసే క్రమంలో చెలరేగిన మంటలు సమీప పంట పొలానికి విస్తరించడంతో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడి పంట పూర్తిగా అగ్నికి ఆహుతైన ఘటన ఫరూక్నగర్ మండలం కొండన్నగూడ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. బాధితుడి కథనం ప్రకారం గ్రామానికి చెందిన పాపయ్య యాదవ్ తన వ్యవసాయ భూమిలో నాలుగు ఎకరాల పంటను సాగు చేశారు. అయితే తన పొలం సమీపంలో ఉన్న మరో రైతు తన పొలాన్ని చదును చేసే క్రమంలో వ్యర్థాలకు నిప్పంటించాడు. దీంతో మంటలు సమీపంలో ఉన్న కంది పంటకు అంటుకొని పంట పూర్తిగా దగ్ధమైంది. నాలుగు ఎకరాలలో ఉన్న కంది పంట పూర్తిగా కాలిపోయిందని, సుమారు రూ. 1.5 లక్షల ఆస్తి నష్టం జరిగిందని బాధిత రైతు వాపోయాడు. ప్రభుత్వం స్పందించి తగిన ఆర్థిక సాయం చేయాలని కోరారు. చేతికొచ్చిన పంట కండ్ల ముందు కాలిపోతుంటే ఏమి చేయలేకపోయామని, మంటలను అదుపు చేయడానికి ప్రయత్నించిన ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని లబ్ధిదారుల వద్దకు చెక్కుల పంపిణి..

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

షాద్ నగర్ నిజం చెపుతాం మార్చ్ 6 ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో అలసత్వం వద్దని, ప్రజా ప్రభుత్వం పార్టీలకు అతీతంగా పనిచేస్తున్నదని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం రోజున షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నందిగామ మండలానికి సంబందించిన 33 మంది లబ్ధిదారులకు రూ. 33,03,828 లక్షలు కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు.పేద కుటుంబాలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరాలని రాష్ట్ర ప్రభుత్వం సంక్షోభంలో కూడా నిధులను మంజూరు చేస్తుందని అన్నారు.ఇంకా రానివారికి ఎటువంటి సందేహాలు అవసరం లేదని త్వరలో మిగిలిన వారికీ కూడా అందించడం జరుగుతుందని అన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న స్థానికంగా ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రియాంక శివ శంకర్

గౌడ్, తహసీల్దార్ రాజేశ్వర్ మండల పార్టీ అధ్యక్షుడు నర్శింలు, నేతలు రాం రెడ్డి,కొమ్ము కృష్ణ,కుమార స్వామి గౌడ్,చంద్ర పాల్ రెడ్డి కృష్ణ, కృష్ణ గౌడ్,రవీందర్ గౌడ్,నర్శింలు, సీతారాం మంకాల శ్రీశైలం, ఆవుల శివ శంకర్, విగేష్ రెడ్డి, బుగ్గ శ్రవణ్ సములయ్య గుండాల వేణుగోపాల్ శేఖర్ రెడ్డి , రాజలింగం గౌడ్ వెంకటేష్ , నర్సింహ జ్ఞానేశ్వర్ వెంకట చారి, అధికారులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

ఈవీఎం గోదాం కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

జగిత్యాల,మార్చి 6 (నిజం చెపుతాం) గురువారం రోజున జిల్లాలో గల ఈవీఎం గోడౌన్ ను ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రతకు సంబంధించి ప్రతి నెలలో తనిఖీ లో భాగంగా ఈ రోజు ఈవీఎం గోడౌన్ ను గుర్తింపు పొందిన జాతీయ మరియు రాష్ట్ర రాజకీయ పార్టీల నాయకులు మరియు అదనపు కలెక్టర్ బి.ఎస్ లత కలిసి సందర్శించడం జరిగిందని తెలిపారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, ఆర్డిఓ మధు సుధన్, ఎమ్మార్వో రాంమోహన్, తదితరులు పాల్గొన్నారు.

జనసేన శేరిలింగంపల్లి టీం, నల్లగండ్ల పై ఓవర్ పరిసర ప్రాంతాలను పరిశీలించింది.

శేరిలింగంపల్లి, మార్చ్ 06 (నిజం చెపుతాం) : - నమస్తే శేరిలింగంపల్లి కార్యక్రమంలో భాగంగా 12వ రోజు, జనసేన శేరిలింగంపల్లి ఇన్‌చార్జ్ మాధవ్ రెడ్డి నేతృత్వంలో జనసేన శేరిలింగంపల్లి టీం, నల్లగండ్ల పై ఓవర్ పరిసర ప్రాంతాలను పరిశీలించింది. సందర్శన సందర్భంగా ఆ ప్రాంతంలోని అసలు పరిస్థితి గమనించగా, పారిశుద్ధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నట్టు వెల్లడైంది. రోడ్లు, ఫుట్‌పాత్‌లు చెత్తాచెదారంతో నిండిపోయి ఉండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంకా ముఖ్యంగా, స్థానికులతో జరిపిన చర్చల్లో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ విక్రయం పెరిగిపోతుందని, రాత్రి వేళల్లో ఈ ప్రాంతం అసాంఘిక కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా మారిందని తెలియజేశారు. ఆలయాలు సమీపంలో ఉన్నా, భద్రతా సమస్యల కారణంగా మహిళలు, సాధారణ ప్రజలు రాత్రివేళలలో ఆ మార్గంలో ప్రయాణించడానికి భయపడుతున్నారని వారి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, తక్షణమే జిహెచ్ఎంసి ఆన్లైన్ దీనిపై దృష్టి సారించి, పరిసర ప్రాంతాల శుభ్రతను మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలి. అలాగే, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు పటిష్టమైన భద్రతా చర్యలు అమలు చేయాలని జనసేన పార్టీ డిమాండ్ చేస్తోంది. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జనసేన నాయకులు ఉలిసి శ్రీనివాసరావు రాహుల్ రామాంజనేయులు, సాయి వెంకట్రావు, అడ్డాల భూలోకరావు,సురేష్, జన సైనికులు పాల్గొనడం జరిగింది.

జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు: జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్

జగిత్యాల, మార్చి 6 (నిజం చెపుతాం) జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (మార్చి 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. గారు సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

మాంస ప్రియులకు అత్యుత్తమ మైనది మధూస్ హెర్బల్ చికెన్

- యన్.యం.ఆర్.ఐ.డైరెక్టర్ డాక్టర్ యస్.బి.బర్ముట్టే

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 6 (నిజం చెబుతాం)యాంటీబయాటిక్స్ లేకుండా వినియోగదారులకు సురక్షితమైన రుచికరమైన పోషకాలతో కూడిన చికెన్ అందించటానికి మధూస్ హెర్బల్ చికెన్ చేస్తున్న కృషి అభినందనీయమని ఐసిఎఆర్-నేషనల్ మీట్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ యస్. బి. బర్ముద్దే అన్నారు. గురువారం ఉదయం హైదరాబాద్ లోని ఐసిఎఆర్ నేషనల్ మీట్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ లో జరిగిన మధూస్ హెర్బల్ చికెన్ ప్రారంభం గా జరిగిన సాంకేతిక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఆకలి సూచికలో 125 దేశాలలో భారతదేశం 111 వ స్థానంలో ఉండటం భారత జనాభా యొక్క పోషక అవసరాలను పెంచాల్సిన అవసరాన్ని సూచిస్తుందని అన్నారు. మాంసంతో సహా జంతు ఆధారిత ఆహారాలు ప్రోటీన్, విటమిన్ ఖనిజ అవసరాలను తీర్చడంలో సహాయపడతాయని ఈ సందర్భంగా ఆయన వివరించారు. మాంసం ఉత్పత్తి, ప్రోససింగ్ వినియోగ సాంకేతికత ల ద్వారా ఆధునిక వ్యవస్థీకృత మాంస రంగం అభివృద్ధికి సంస్థ చేస్తున్న కృషిని, వివిధ కార్యకలాపాల గురించి కూడా ఆయన వివరించారు. వ్యవసాయ వ్యాపార ఇంక్యుబేటర్ ప్రిన్సిపల్, సైంటిస్ట్ మరియు పిఐ డాక్టర్ యం. ముత్తు కుమార్ పరిశుభ్రమైన మాంసం ఉత్పత్తి యొక్క ప్రాముఖ్యత, విలువ జోడింపు పశువుల సరఫరా గొలుసులో వ్యవస్థాపకులు స్టార్టప్ లకు అందుబాటులో ఉన్న అవకాశాలపై ప్రజంటేషన్ ఇచ్చారు. ఇంక్యుబేషన్ కార్యక్రమం ద్వారా వారందరికీ మద్దతు లభిస్తుందని ఆయన తెలియచేసారు.విలువలతో కూడిన వ్యాపారం చేయటం తన నైజం అని ప్రజలకు ఆరోగ్యకరమైన చికెన్ అందించటానికి అనేక ప్రయోగాల అనంతరం ఈ హెర్బల్ చికెన్ ను అందుబాటులోకి తెచ్చామని మధూస్ హెర్బల్ ఫార్మ్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ వసంతు మధుసూదన్ రెడ్డి అన్నారు ఇందుకు విశేష కృషి చేసిన పివి నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీ పౌల్ట్రీ రీసెర్చ్ స్టేషన్ హైదరాబాద్ ప్రొఫెసర్ గుర్రం, శ్రీనివాస్ మరియు ముఖ్యంగా మాకు సలహాలు సూచనలు ఇస్తూ మాకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించిన ఐసిఎఆర్- యన్ యం ఆర్ ఐ డైరక్టర్ డాక్టర్ యస్.బి. బర్ము కు అలాగే సైంటిస్ట్ డాక్టర్ ముత్తు కుమార్ కు ఆయన ధన్యవాదాలు తెలియచేసారు. మధూస్ హెర్బల్ చికెన్ పెంచే విదానం యాంటీబయాటిక్స్ లేకుండా పైటో బయాటిక్స్ తో కూడిన మూలికల

సమాహారంతో పూర్తి! శాఖాహారం ఇస్తూ ఎలా మధూస్ హెర్బల్ చికెన్ తయారు చేస్తున్నది అలాగే ఐసిఎఆర్-యన్ యంఆర్ ఐ నిబంధనలకు అనుగుణంగా చేస్తున్న ప్రాసెసింగ్ విదానాన్ని గురించి మధూస్ హెర్బల్ చికెన్ సి ఈ ఒ యస్.వి.రామప్రసాద్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.ఎంతో ఆరోగ్యకరమైన వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు మేదావులు, విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని అభినందించారు.

రజక మహిళను వ్యక్తి వేధిస్తున్నాడని ఫిర్యాదు

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ముదిగొండ రాంబాబు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మార్చి 6 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శ్రీనిలయం అపార్ట్మెంట్ పాల్వంచయాజమాన్యం మరియు కమిటీ సభ్యులకు అపార్ట్మెంట్ వాచ్మెన్ అండ్ లాండ్రీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు నంద్యాల వెంకటేశ్వర్లు యాదగిరి అధ్యక్షతన వినతి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రజక వృత్తిదారుల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ముదిగొండ రాంబాబు పాల్గొని మాట్లాడుతూ. విషయం:- ది 25/2/ 2025 న మా మహిళ వాచ్మెన్ రజక గాదే లక్ష్మి రాత్రి 7 గంటల సమయంలో స్నానం చేస్తుండగా మీ అపార్ట్మెంట్ కి చెందిన జి..సునీల్ కులం(కరణం)కు చెందిన వ్యక్తి సెల్ఫోన్తో ఫోటోలు తీయడం జరిగింది వ్యక్తిగతంగా రజక మహిళ బలహీనురాలని భర్త అంగవైకల్యుడని, ఆమెపై లైంగిక దాడులు ఉద్దేశపూర్వకంగా చేస్తున్నాడు, గతంలో ఉన్న వాచ్మెన్ భార్యలపై కూడా వ్యవహరించాడు కావున తక్షణమే మీ అపార్ట్మెంట్ కమిటీగా ఆయనపై చర్యలు తీసుకొని శ్రీనిలయం అపార్ట్మెంట్ నుంచి కాళీ చేయించాలని మరియు గాదె లక్ష్మికి జరిగిన సంఘటనపై స్పందించి సపోర్ట్ చేయాలని తెలియపరుస్తూ మా గాదె లక్ష్మి చేస్తున్న పని మరలా పునర్దించాలని ఫ్లాట్ 1000 రూపాయలు ఇవ్వాలని అపార్ట్మెంట్ ప్రెసిడెంట్ మరియు కమిటీ సభ్యులు వీటిపై వెంటనే స్పందించి సునీల్ పై అపార్ట్మెంట్ కమిటీ సభ్యుల అసోసియేషన్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అపార్ట్మెంట్ వాచ్మెన్ లకు వ్యక్తిగత పనులు చెప్పకూడదని ఇళ్లల్లో పని చేసుకునే రూల్ లేకపోయినా చేయించుకుని తప్పుడు దొంగతనాలు వేయొద్దని తెలియపరిచారు కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం రజక మహిళా అపార్ట్మెంట్ వాచ్మెన్ లక్ష్మికి శ్రీ నిలయం అపార్ట్మెంట్ యాజమాన్యం తగు న్యాయం

చేయకపోతే అపార్ట్మెంట్ పర్మిషన్స్ రద్దు చేసేదాకా మున్సిపాలిటీ కార్పొరేషన్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఉప్పునూరి నాగయ్య,బిక్షం,శ్రావణి,రమేష్ హరినాథ్ బాబు, రాము తదితరులు పాల్గొన్నారు.

పినపాక నియోజకవర్గం అధ్యక్షులుగా తుమ్మల. కిరణ్ కుమార్ నియామకం...

భద్రాచలం మార్చి 6 (నిజం చెబుతాం న్యూస్ (ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సారపాక లో మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడిపోల్ రాజ్ నాయకత్వంలో జరిగిన పినపాక నియోజకవర్గం మాల మహానాడు ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు పూల.రవీందర్ హాజరై సారపాక కు చెందిన తుమ్మల కిరణ్ కి పినపాక నియోజకవర్గం అధ్యక్షులుగా నియామక పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పూల రవీందర్ సీనియర్ నాయకులు మాట్లాడుతూ జిల్లాలో మాల మహానాడు బలోపేతం చేసే దిశగా జిల్లాలో ఐదు నియోజకవర్గాలలోని నియోజకవర్గ కమిటీలు వేసే భాగంగా పినపాక నియోజకవర్గం అధ్యక్షులుగా తుమ్మల కిరణ్ నియమించడం జరిగిందని రాష్ట్రంలో ఉన్నటువంటి మాల సంఘాలన్నీ జాతీయ అధ్యక్షులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో ఏదో ఒక పార్టీలకు తొత్తులుగా ఉన్న సంఘాలేనని అందుకే ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటం నీరుగారుతుందని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు ఎర్రమళ్ళ రాములు, నాయకత్వంలో ఏ పార్టీలకు తొత్తుగా లేకుండా స్వతంత్రంగా ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడే ఉద్యమం చేపడుతామని, ప్రతి ఒక్క జాతీయ రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు మేక వన్న పులి లెక్క లేరని,పులి వన్నె మేకలు లెక్క ఉన్నారని రానున్న కాలంలో రాష్ట్రవ్యాప్తంగా మాల మహానాడు బలోపేతం చేసి మాల మహానాడు ఒక సంఘం కాకుండా ఒక రాజకీయ శక్తిగా ఎదిగే అవసరం ఉందని భవిష్యత్తులో రాజకీయ పార్టీ స్థాపించి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా పోరాడుతామని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా పినపక నియోజకవర్గం అధ్యక్షులుగా ఎన్నికైన తుమ్మల.కిరణ్ మాట్లాడుతూ భవిష్యత్తులో నియోజకవర్గంలో మాలమహానాడుబలోపేతానికి,ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడడానికి నియోజకవర్గంలో మాలమహానాడు బలే పోతాం చేస్తానని నాపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పజెప్పినందుకు జిల్లా అధ్యక్షులు పూల.రవీందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి. పాల్రాజ్ జిల్లా ఉపాధ్యక్షులు నవతన్ గార్లకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

ఈకార్యక్రమంలోభూపల్లి.నరసింహారావు,గుర్రాల.సుదర్శన్,కొట్టే.అనిల్, ఇలంగి.లాలయ్య ,బర్ల.రామకృష్ణ, ద ా ం ా . క ా ర ్ త ి క ్ , ఎ ా ట ి . అ శ ో క ్ , జినుగు.దాస్,చెలికాని.రమేష్,ప్రభాకర్,కొంగా.మహేష్,మాచర్ల.సంపత్, కోడిరెక్కల.రంజిత్,పంగి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం(హెచ్ సి యు)ని సందర్శించిన ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 6 (నిజం చెబుతాం)ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బిఏ, బికాం లకు చెందిన ద్వితీయ సంవత్సరం విద్యార్థులు హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని రాజనీతిశాస్త్ర, అర్థశాస్త్ర, చరిత్ర, సామాజిక శాస్త్ర విభాగం వాణిజ్య, నిర్వహణ శాస్త్ర విభాగం ఆచార్యులు , పరిశోధక విద్యార్థులతో మమేకమయ్యారు. ఆయా విషయాలలో ఇటీవలి పరిశోధనల తీరును గురించి తెలుసుకున్నారు. విశ్వవిద్యాలయ గ్రంథాలయంని సందర్శించారు. పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న విద్యార్థులతో సంభాషించారు. బికాం విద్యార్థులకు నిర్వహణా శాస్త్ర ఆచార్యులు పి. రాజశేఖర్ "నిర్వహణశాస్త్రంతో ఉపాధి అవకాశాలు" అనే అంశంపై విస్తృత ఉపన్యాసం చేశారు. విద్యార్థులకి ఎంకాం, ఎంబిఏ లతో కెరియర్ ఎలా ఉంటుందో తెలియజేశారు. ఈ ఖ్షిన సందర్శన కార్యక్రమంలో డా.సిహెచ్ సత్యనారాయణ (వాణిజ్య శాస్త్రం), డా.ఎన్ రాజశ్రీ(అర్థశాస్త్రం), పి.విజయ్ కుమార్ (రాజనీతిశాస్త్రం), పి.వెంకటేశ్వర్లు (చరిత్ర) అధ్యాపకులు, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

పర్వతాపూర్ లో మహిళా దినోత్సవం వేడుకలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చ్ 6(నిజం చెబుతాం)అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పీర్జదిగుడా కార్పొరేషన్ పర్వతపూర్ 3వ డివిజన్ పరిధిలోని సాయి ఐశ్వర్య కాలనీ లో రాష్ట్ర భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు కంజుల సుగుణారెడ్డి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ భారతీయ జనతా పార్టీ మేడ్చల్ అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, సీనియర్ నాయకులు విక్రమ్ రెడ్డి , రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి , పిర్జాదిగుడా మాజీ కార్పొరేటర్ బొడిగె స్వాతి కృష్ణ గౌడ్,పల్లె రాధిక, సాయి ఐశ్వర్య కాలనీ ప్రెసిడెంట్ సరిత దేవి సుధా,కొల్లపూడి విజయలక్ష్మి, కాలనీ మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది,

శ్రీ సాయి డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

- కాకతీయ యూనివర్సిటీ ప్రకటించిన 1వ,3వ,5వ సెమిస్టర్ డిగ్రీ పరీక్ష ఫలితాలలో

భద్రాచలం మార్చి 6 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంపట్టణానికి చెందినశ్రీ సాయి డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యంత మెరుగైన ప్రతిభను కనబరిచారు.ఉత్తమ ఫలితాలు సాధించిన 1వ,3వ,5వ సెమిస్టర్ విద్యార్థుల్లో ప్రథమ స్థానంలో మొదటి సెమిస్టర్ విద్యార్థిని పుట్టి స్వాతి 8.94 బి.యస్.సి. (యమ్ పి.సియస్)ద్వితీయ స్థానంలో మూడవ సెమిస్టర్ విద్యార్థిని యస్. వినీషా 8.72 (బి.కామ్), తృతీయ స్థానంలో మొదటి సెమిస్టర్ విద్యార్థి సిహెచ్. సాయిక్రిష్ణ 8.64 బి.యస్.సి. (యమ్. సి.సియస్) మరియు ఉత్తమ ఫలితాలు సాధించిన ఐదవ సెమిస్టర్ విద్యార్థులుపి.కావ్య 8.58, వై .గగన 8.54, వి.పూజిత 8.18, ఓ.సోనీ సరయు 8.40, జె.స్నేహాలత 8.32, జి.ప్రియాంక 8.43, కొమరం నాగలక్ష్మి(బి.ఏ) 8.10.ఉత్తమ ఫలితాలు సాధించిన మూడవ సెమిస్టర్ విద్యార్థులు ఎస్కె హుస్సేన్ బీ 8.45, ఎస్కె. నజీమా బేగం 8.19, బి ఆశదీపిక 8.40 , యస్.పవన్ జగన్నాధ్ 7.78, డి.వేద వర్షిత 8.14, ఉత్తమ ఫలితాలు సాధించిన మొదటి సెమిస్టర్ విద్యార్థులు బి.శ్రీలేఖ 8.22, కె.రవళిక 8.13, జి.మౌనిక 8.41, ఎస్కె.నస్వా (బి.ఎ) 7.98. తదితర విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టరులు శ్రీ కందుల రవికుమార్, శ్రీ సిద్ధార్థ శ్రీనివాసరావు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బాలాజీ సింగ్, వైస్

ప్రిన్సిపాల్ డి.నరేష్ కుమార్, అకడమిక్ ఇంచార్జ్ బి.రఘు. మరియు అధ్యాపక,అధ్యపకేతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

కామ్రేడ్ నాగరాజును పరామర్శించిన మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు

భద్రాచలం మార్చి 6 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు,కార్మిక సంఘం సిఐటి యు.నాయకులు నకరికంటి నాగరాజు ఇటీవల అనారోగ్యానికి గురై ఖమ్మం ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది వచ్చిన నేపథ్యంలో సిపిఎం రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు, మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవికుమార్, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి, పార్టీ పట్టణకార్యదర్శి గడ్డం స్వామి లు పరామర్శించడం జరిగింది. గత రెండు నెలలుగా లివర్ ఇన్ఫెక్షన్ తో బాధపడుతూ కొద్దిరోజులుగా ఖమ్మం ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొంది వచ్చిన సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు నగరికంటి నాగరాజును నాయకులు పరామర్శించి ధైర్యం చెప్పడం జరిగింది.

ఎమ్మెల్సీ ఎలక్షన్లో భారతీయ జనతా పార్టీ రెండు సీట్లు కైవసం

- హర్షం వ్యక్తం చేస్తున్న బిజెపి నాయకులు
- బిజెపి మణుగూరు టౌన్ అధ్యక్షులు ఈసాల వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మార్చి 6 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం. మణుగూరు. టౌన్ అధ్యక్షులు ఈసాల వెంకటేశ్వర్లు. మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు.మూడు ఎమ్మెల్సీ సీట్లలో రెండు భారతీయ జనతా పార్టీ విజయం సాధించింది దీనిపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. కరీంనగర్ మెదక్ నిజామాబాద్ అదిలాబాద్ ఉపాధ్యాయ ఎన్నికల్లో. మలక కొమరయ్య గారు. మరియు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అంజి రెడ్డి గేలుపుపై వారికి శు భాకాంక్షలు తెలియజేస్తూ

భారతీయ జనతా పార్టీ రోజురోజుకు తన బలాన్ని పెంచుకుంటూ నరేంద్ర మోడీ నాయకత్వంలో ముందు దూసుకు పోతుంది. ప్రభుత్వ నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు రోజురోజుకు నమ్మకం సన్నగిల్లుతోంది ఎమ్మెల్సీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రచారం చేసిన పట్టబద్రులు మరియు ఉపాధ్యాయులు

పట్టించుకోనటువంటి విషయాన్ని గ్రహించవలసిందిగా కోరుచున్నాము అలాగే టిఆర్ఎస్ పార్టీ ఆల్రెడీ చేతికి లబడి కొట్టుమిట్లాడుతుంది ఇకపోతే తెలంగాణలో భారతీయ జనతా పార్టీ కాషాయపు జెండా ఎగరేయటమే తరువాయి అన్నారు.

భయం వద్దు.. ప్రశాంతంగా పరీక్షలు రాయండి

– ఇంటర్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కందాళ

పాలేరు మార్చి 6 నిజం చెపుతాం న్యూస్,,పరీక్షలు రాస్తున్న ఇంటర్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన పాలేరు మాజీ శాసనసభ్యులు గౌరవ కందాళ ఉపేందర్ రెడ్డి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలను పొందాలని పాలేరు మాజీ శాసనసభ్యులు గౌరవ కందాళ ఉపేందర్ రెడ్డి ఇంటర్ విద్యార్థులకు సూచించారు. బుధవారం నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో పరీక్షలు రాసే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం పరీక్షలు అంటే భయపడవలసిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. అధ్యాపకులు, తల్లిదండ్రులు పరీక్షల పేరుతో తమ పిల్లలపై ఒత్తిడి తేవద్దని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా ప్రోత్సహించాలని కోరారు. సమయపాలన పాటిస్తూ, ఆందోళనకు గురి కాకుండా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలను పొందాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించి ఉన్నత చదువులు చదవాలని కోరారు.

ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు

- పరీక్ష కేంద్రాల వద్ద ప్రత్యేక దృష్టి పెట్టిన ఎస్సై కూచిపూడి జగదీష్.

పాలేరు మార్చి 6 నిజం చెపుతాం న్యూస్,,తిరుమలాయపాలెం మండలం లో పిండిప్రోల్ 2 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఉదయం 8:30 గంటలకే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. ఆరగంట ముందే కేంద్రాల్లోకి అధికారులు విద్యార్థులను అనుమతించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష నిర్వహించారు. మండలంలో 2 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా అందులో తిరుమలాయపాలెం లో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 125 మంది విద్యార్థులకు గాను 106 మంది విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు హాజరు కాగా 19 మంది గైర్హాజర్ అయ్యారని విద్యాలయ ప్రిన్సిపాల్ ఏసోబు అన్నారు. మరో పరీక్ష కేంద్రమైన పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 174 మంది విద్యార్థులకు గాను ముగ్గురు విద్యార్థులు గైర్హాజర్ అయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు అన్నారు. ముందుగా పరీక్ష కేంద్రం పరిధిలో 144 సెక్షన్ విధించినట్లు ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు

నిజం తెలుగు దినపత్రిక రిపోర్టర్ దుర్గం సురేంద్ర సాయి వారి వివాహ మహోత్సవం

- నిజం తెలుగు దినపత్రిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో సత్యనారాయణ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మార్చి 6 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం దుర్గం గణేష్– పార్వతి దంపతులు కుమారుడు సురేంద్ర సాయి వెడ్స్ సుకన్య వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొని నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో సత్యనారాయణ మరియు ఈ యొక్క కార్యక్రమంలో మనం తెలుగు దినపత్రిక పినపాక నియోజకవర్గం ప్రతినిధి స్టాలిన్ మరియు జానీ రఫీ సూర్య రిపోర్టర్ రవి ప్రేమ్ మరియు మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

ఇన్స్పైర్ అవార్డుకి ఎంపికైన సింగరేణి పాఠశాల విద్యార్థి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: మార్చి 6 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం చే నిర్వహించే సైన్స్ ఇన్స్పైర్ మానక్ అవార్డు 2024-25వ సంవత్సరంలో సింగరేణి ఉన్నత పాఠశాల పీవీ కాలనీ మణుగూరు విద్యార్థి ఎస్ డి ఇంతియాజ్ ఇంక్ ఫ్రమ్ స్మోక్ అనే అంశానికి గాను సెలెక్ట్ చేయబడి రాష్ట్ర ప్రభుత్వం వారిచే ఇవ్వబడే 10 వేల రూపాయలు వివిధ రకాల సైన్స్ ప్రాజెక్ట్స్, వర్కింగ్ మోడల్స్ తయారుచేసి రాబోయే సంవత్సరంలో జిల్లాస్థాయి,రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో ప్రదర్శించడానికి అవకాశం కల్పించారు, ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎస్.రమేష్ ప్రధానోపాధ్యాయురాలు స్వరూప రాణి సెలెక్ట్ కాబడిన విద్యార్థి ఎస్ డి ఇంతియాజ్ ను, మరియు గైడ్ చేసిన ఉపాధ్యాయురాలు మమత ని అభినందించారు.

నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి సహకరించవద్దు..

ఏఎస్పీ విక్రాంత్ సింగ్.. చర్ల మార్చి6 (నిజంన్యూస్)జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు చర్ల పోలీసులు సిఆర్పిఎఫ్ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం కార్యక్రమానికి భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు మండల పరిధిలోని ఏజెన్సీ గ్రామాలైన బట్టిగూడెం,రామచంద్రాపురంలో ఏర్పాటు చేసారు కార్యక్రమంలో భాగంగా ఈ రెండు గ్రామాల్లోని ప్రతి ఇంటిని సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి ఎవరూ సహకరించవద్దని గ్రామస్తులకు సూచించారు.గ్రామాల్లోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.పరోక్షంగానైనా,ప్రత్యక్షంగానైనా నిషేధిత మావోయిస్టు పార్టీకి సహకరించిన వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉన్న పోలీస్ శాఖ తరపున అట్టి సమస్యలను సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ రాజ్ కుమార్,చర్ల సిఐ రాజువర్మ,ఎస్ఐ నర్సిరెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఎల్బిసి.టన్నెల్ ప్రమాదంపై నిపుణులతో సమగ్ర విచారణ జరపాలి

హుజూర్ నగర్ మార్చి 6 నిజం చెపుతాం న్యూస్ప్రమాదానికి బాధ్యులైన కాంట్రాక్టర్ ని బ్లాక్ లిస్టులో పెట్టాలి మరణించిన కార్మికుల కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలి1979 వలస కార్మికుల చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలి.బీసీడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి యల్కసోమయ్య గౌడ్.నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగిన ఎస్ ఎల్ బి సి టన్నె ల్ ప్రమాదంపై నిపుణుల కమిటీతో సమగ్ర దర్యాప్తు జరిపి అందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి, మరణించిన కార్మికుల ఒక్కొక్క కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం హుజూర్నగర్ ఆర్డిఓ కార్యాలయం ముందు ఎస్ ఎల్ బి సి ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయ డిటి శ్రీనివాసు కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సోమయ్య గౌడ్ మాట్లాడుతూ ఫిబ్రవరి 22న ఉదయం ప్రమాదం జరిగితే 12 రోజులు గడిచిన గల్లంతైన కార్మికుల ఆచూకీ తెలవకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస భద్రత ప్రమాణాలు పాటించకపోవడం ముందుచూపు లేకపోవడం జియాలజికల్ అధికారుల వైఫల్యం వల్లనే ఈ ప్రమాదం జరిగి ఇద్దరు ఇంజనీర్లు 6 మంది కార్మికులు గల్లంతయ్యారని అన్నారు. మరణించిన కార్మికుల కుటుంబాల అక్రందన హృదయ విదారకంగా ఉందని ఆ కార్మికుల కుటుంబాలను అన్ని విధాల ఆదుకోవాలని, మరణించిన కార్మికుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని,ప్రమాదానికి కారణమైన కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. 1979 వలస కార్మిక చట్టాన్ని అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని కనీసం ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటిన కార్మిక శాఖ మంత్రిని నియమించలేదని విమర్శించారు. కార్మిక చట్టాలను చట్టాలను పకడిబందీగా అమలు చేయకపోవడం కనీస భద్రత ప్రమాణాలు పాటించకపోవడం వల్లనే ఇలాంటి సంఘటనలు జరిగి కార్మికుల ప్రాణాలు గాలిలో దీపాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సమస్యల పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఉపతల నరేష్ నకరికంటి అంజయ్య కలకొండ వీరస్వామి బెస్త మధు విహాల్ రాకేష్ రాజు ఉపేందర్ వెంకన్న నాగేశ్వరరావు మట్టపల్లి నాగరాజు రామకృష్ణ రాము చల్లా సుశీల మంగమ్మ కిట్టమ్మ స్వర్ణ తదితరులు పాల్గొన్నారు

కోదాడ రామాలయానికి అడ్లూరు శివాలయానికి భారీ విరాళం

- మూడు లక్షల ఆరువేల రూపాయలు అందజేసిన నారప రాజు లక్ష్మీనారాయణ పింగళి అమూల్య కూతుర్లు హర్షిని మేఘన
- దాతలను అభినందించిన ఆలయ కమిటీ చైర్మన్ సభ్యులు
- ఆధ్యాత్మిక దాతృత్వాలు పుణ్యకార్యాలు

కోదాడ, మార్చి 06(నిజం చెపుతాం)ఆధ్యాత్మిక దాతృత్వాలు పుణ్య కార్యాలని కోదాడ రామాలయం ఆలయ కమిటీ చైర్మన్ నాగు బండి రంగా మరియు అడ్లూరు శివాలయ గుడి నిర్వాహకులు పింగళి నర్సిరెడ్డి అన్నారు బుధవారం కోదాడ పట్టణం పింగళి అమూల్య వీధికి చెందిన ప్రముఖ ఎన్నారై నారప రాజు లక్ష్మీనారాయణ పింగళి అమూల్య కూతుర్లు హర్షిని, మేఘన లు కోదాడ రామాలయం అభివృద్ధికి 1 లక్ష 53 వేల రూపాయల విరాళం అందజేసిన సందర్భంగా దాతలను అభినందిస్తూ మాట్లాడారు. ఉన్నత విద్యలు అభ్యసించి ఉన్నత స్థాయిలో ఉండి అమెరికాలో స్థిరపడి జన్మభూమి కోదాడకు ఏదో ఒకటి చేయాలని సంకల్పంతో దాచుకున్న డబ్బులను ఆలయానికి విరాళం అందజేసిన హర్షిని మేఘన అభినందనీయుల అని పలువురు కొనియాడారు. వారిని ఆదర్శంగా తీసుకొని మరి కొంతమంది ఆలయ అభివృద్ధికి భాగస్వాములు కావాలని కోరారు అదేవిధంగా అడ్లూరులో నూతనంగా నిర్మిస్తున్న శివాలయానికి 1 లక్ష యాభై మూడు వేల రూపాయలు దేవాలయ నిర్వాహకులు పింగళి నర్సిరెడ్డికి ఇదే రోజు అందజేశామని దాతలు నారపరాజు లక్ష్మీనారాయణ పింగళి అమూల్య తెలిపారు అమెరికాలో స్థిరపడి తన సొంత పుట్టిన ఊరు కోదాడ లోని దేవాలయాల అభివృద్ధికి తోడ్పడుతున్నందుకు ఆలయ నిర్వాహకులు సభ్యులు పట్టణ ప్రజలు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో భవాని నగర్ విరాళాల కమిటీ సభ్యులు సేకు రమేష్ బండారు శ్రీనివాసరావు జూలూరు బసవయ్య సిరంగి నరసింహారావు గరిడేపల్లి లక్ష్మణరావు అవినాష్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవోదయ విద్యాలయానికి స్థల పరిశీలన

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్

గరిడేపల్లి మార్చి 6 (నిజం చెపుతాం)మండుటెండలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ ప్రాంతాన్ని, నవోదయ విద్యాలయం కొరకు కేటాయించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ పరిశీలించారు. గురువారం మధ్యాహ్నం 1:00 నుండి 3 గంటల వరకు మండుటెండలో రెవెన్యూ అధికారులతో కలిసి కలెక్టర్ గడ్డిపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 57ను పరిశీలించారు. అన్ని హంగులతో ప్రభుత్వం 20 ఎకరాలలో నూతనంగా నిర్మించ దల్చిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్ స్కూల్ నిర్మాణ స్థలాన్ని టెండరు ప్రక్రియ, నవోదయ విద్యాలయం కొరకు 30 ఎకరాల స్థలాన్ని కలెక్టర్ తేజస్ పరిశీలించారు. ఇంటిగ్రేటెడ్ రేషన్షియల్ స్కూల్ నిర్మాణానికి అనువైన పరిస్థితులు అనుకూల వాతావరణం తదితరాంశాలను పరిశీలించారు. టిడబ్ల్యూఐడీసీ ఇంజనీర్ అధికారి రమేష్ ను సమగ్ర వివరాలతో నివేదిక పంపాలని రెసిడెన్షియల్ స్కూలుకు మంచి రహదారి నిర్మాణానికి వివరాలు పంపాలని, ఈఈ రమేష్ కు తెలిపారు. నవోదయ విద్యాలయానికి 30 ఎకరాల స్థల సేకరణ పనులు జరుగుతున్నావని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులు టెండర్ ప్రక్రియలో ఉన్నావని రెసిడెన్షియల్ స్కూలుకు గడ్డిపల్లి నుండి పొలాల మధ్యలో ఉన్న రోడ్డును అలాగే చిన్న గార కుంట తండా నుండి ఉన్న రోడ్డుని కలెక్టర్ రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట హుజూర్నగర్ ఆర్డిఓ శ్రీనివాసులు, తాసిల్దార్ కవిత, సర్వేయర్ భాస్కర్, ఆర్ ఐ రాంబాబు, అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి విజయం పై హర్షం

- జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయి బాబు

తుంగతుర్తి మార్చి 6 నిజం చెప్పుతాం రాష్ట్రంలో నిర్వహించినటువంటి మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పార్టీ రెండు స్థానాలను గెలుచుకోవడం పై జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా హర్షం వ్యక్తం చేశారు రాష్ట్రంలో బిజెపి ఎదుగుదలకు ఇదే నిదర్శనం అని ఉపాధ్యాయులు గ్రాడ్యుయేట్స్ మేధావులు అందరూ కలిసి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఫల్యాలకు నిరసనగా బిజెపిని గెలిపించారని టిఆర్ఎస్ పార్టీకి ఎన్నికల్లో పోటీ చేసే ధైర్యం లేకుండా పోయిందని అన్నారు తప్పకుండా వచ్చే ఏ ఎన్నికైనా బిజెపి విజయం సాధిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నారాయణదాసు నాగరాజు కత్తుల నరేష్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు గాజుల మహేందర్ ఉప్పుల లింగయ్య పూసపల్లి శ్రీనివాస్ బొంకూరి నవీన్ పోడేటి సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

ఘనంగా బిఆర్ఎస్ నాయకులు కొప్పుల సైదిరెడ్డి జన్మదిన వేడుకలు

హుజూర్ నగర్ మార్చి 6 నిజం చెపుతాం న్యూస్ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్, సూర్యాపేటసూర్యాపేట జిల్లా, హుజూర్ నగర్ బిఆర్ఎస్ సీనియర్ నేత, ఉద్యమ నాయకులు, హుజూర్నగర్ మాజీ జడ్పిటిసి డాక్టర్ కొప్పుల సైదిరెడ్డి జన్మదినం పురస్కరించుకొని నేడు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నందు మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్ రెడ్డి సమక్షంలో డాక్టర్ లికొప్పుల సైదిరెడ్డి గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింద ఈ సందర్భంగా మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి కొప్పుల సైదిరెడ్డి కి జన్మదిశుభాకాంక్షలు తెలియజేసి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో ఎన్నో మంచి పదవులు అనుభవించాలని ఈ సందర్భంగా ఆశీర్వదించారుఇట్టి కార్యక్రమంలో హుజూర్నగర్ మండల బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు కట్టా సతీష్, హుజూర్నగర్ నియోజకవర్గ సోషల్ మీడియా వారియర్ లిబేత శివారెడ్డిగరిడేపల్లి మండల కన్వీనర్ వట్టే యల్లయ్య యాదవ్, నేరేడుచర్ల కన్వీనర్ బుడిగె సతీష్ గౌడ్, కే సతీష్ సోషల్ మీడియా, మఠంపల్లి మండల బిసి నాయకులు నరాలశెట్టి గోపి నాయుడుమరియు పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

తుంగతుర్తి లో రోడ్ ఎక్కిన ...గిరిజన విద్యార్థులు

- ప్రిన్సిపాల్ అరుణశ్రీ కావాలని కోరుతూ... విద్యార్థుల కేకలు

తుంగతుర్తి మార్చి 6 నిజం చెపుతాంగిరిజన గురుకుల బాలికల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ అరుణ శ్రీ ఉండాలని కోరుతూ గిరిజన విద్యార్థులు ఏకంగా జాతీయ రహదారిపై గురువారం మధ్యాహ్నం నిలబడి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొంతమంది విద్యార్థులు మాట్లాడుతూ కావాలని ప్రిన్సిపాల్ మేడం డిప్యూటేషన్ రద్దు చేపించారని ఆరోపించారు. ప్రస్తుతం పరీక్షల సమయం కావున డిప్యూటేషన్ కొనసాగించాలని ప్రిన్సిపల్ ఆమె కావాలని డిమాండ్ చేశారు. జరుగుతున్న సంఘటన పోలీసుల దృష్టికి రాగానే వారు నివారించి విద్యార్థులను గురుకులానికి పంపించారు.